RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

తెలంగాణ తల్లి

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :162 బుధవారం , అక్టోబర్ 01, 2025, పేజీలు -20 వెల :5/-



## కాంగ్రెస్ 'బాకీ కార్డును విడుదల చేసిన హరీశ్‌రావు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయని.. రోడ్లు వేయకుండా ఫ్యూచర్‌సిటీకి ఆరులేన్ల రహదారికి శంకుస్థాపన చేయటం విడ్డూరంగా ఉందని మాజీమంత్రి, బీఆర్‌ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరు గ్యారంటీలకు టాటా చెప్పిన రేవంత్‌రెడ్డి విలువైన భూములను విక్రయిస్తూ లంకె బిందెల వేట సాగిస్తున్నారని విమర్శించారు. మార్పు.. మార్పు అంటూ రాష్ట్ర ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు. మంగళవారం సిద్దిపేటలోని - మిగతా2లో

## హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా

### కాంగ్రెస్ హామీలపై బిఆర్ఎస్ కు ప్రశ్నించే హక్కు లేదు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక లో తామే గెలుస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నిక ల్లో 85 శాతం తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. - మిగతా2లో

### బిఆర్ఎస్ సర్కారు బాకీలు మేము చెల్లిస్తున్నాం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు - మిగతా2లో



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అప్‌డేట్

### తుది ఓటర్ల జాబితా విడుదల




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను సుదర్శన్ రెడ్డి విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు (18-19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళ్లు పైబడిన వారు), 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. -2లో

## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా బతుకమ్మ సంబరాలు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. 2లో



## బిజెపి నేత విజయ్ కుమార్ మల్హోత్రా కన్నుమూత

న్యూఢిల్లీ: ప్రముఖ బిజెపి నేత విజయ్ కుమార్ మల్హోత్రా(93) మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఆయన ఢిల్లీ బిజెపి తొలి అధ్యక్షుడు, అంతేకాక ఢిల్లీ నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచారు. గత కొంతకాలంగా ఢిల్లీలోని - మిగతా2లో

## మళ్లీ రెండురోజులు భారీ వర్షాలు

**●హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం.. ●జనజీవనం అస్తవ్యస్తం**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది. ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు - మిగతా2లో



## ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు.. వీసీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఫోన్ ట్యాపింగ్ కేసుపై రివ్యూ చేస్తామని.. అనంతరం చర్యలపై ఆలోచిస్తామని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. ప్రజల సురక్షితం జీవనానికి పీపుల్ వెల్ఫేర్ పోలీస్ విధానాన్ని తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు. సీపీగా కొత్త సంస్కరణలు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఉద్ఘాటించారు. హైదరాబాద్ సీపీగా వీసీ సజ్జనార్ బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం వీసీ సజ్జనార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సీపీగా తాను చార్జ్ తీసుకున్నానని.. తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికీ ధన్యవాదాలు తెలిపారు వీసీ సజ్జనార్. సెన్సేషనల్ కేసులు చేధించారు.. తనకున్న గత అనుభవంతో హైదరాబాద్ సీపీగా విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. టీం వర్క్‌కు మారుపేరు హైదరాబాద్ కమిషనరేట్ అని ప్రశంసించారు. - మిగతా2లో

### సీపీగా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సిటీలో శాంతి భద్రత కాపాడటమే మా మొదటి కర్తవ్యం అని కొత్త సీపీ వీసీ సజ్జనార్? అన్నారు. మంగళవారం ( సెప్టెంబర్? 30) న హైదరాబాద్ సిటీ సీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మీడియాతో సజ్జనార్ మాట్లాడారు. సిటీలో శాంతి భద్రతలు కాపాడటమే మా మొదటి కర్తవ్యం అన్నారు సీపీ సజ్జనార్. డ్రగ్స్? కంట్రోల్ చేసేందుకు మరిన్ని కఠిన చర్యలు చేపడతామన్నారు. - మిగతా2లో



## పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణలో రేపటి నుంచి సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు లేఖ రాశారు. రాష్ట్రంలో ఈ వానాకాలంలో 43.29 లక్షల ఎకరాల్లో పత్తి సాగైందని, సుమారు 24.70 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. పత్తి రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆదిత్య వింటేజ్ నిర్మాణాలపై ఎంపీ రఘునందన్ ఫైర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



నర్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. - మిగతా2లో

## అబ్దుల్లాపూర్ మెట్‌లో రూ. 6 కోట్ల గంజాయి పట్టివేత..




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన వాటిని పూర్తిగా.. అరికట్టలేకపోతోంది. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు -2లో

## తెలుగు రాష్ట్రాలతో తన అనుభవం అద్భుతమైంది

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లతో తన అనుభవం అద్భుతమైనదని మాజీ DGP జితేంద్ర అన్నారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. - మిగతా2లో



## ట్రంప్ మరో టారిఫ్ బాంబు..ఈసారి దేనిమీదంటే


2


2

## భయపెట్టే రాజకీయాల్ని ఆపండి : రాహుల్ గాంధీ

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం..

**-మొదటిపేజీ తరువాయి:** పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.రేపు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఇక, అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లకు కీలక సూచనలు చేసింది.

## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**-మొదటిపేజీ తరువాయి:** బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది.

## ఆదిత్య వింటేజ్ నిర్మాణాలపై ఎంపీ రఘునందన్ ఫైర్

**-మొదటిపేజీ తరువాయి:** పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. 'టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## తెలుగు రాష్ట్రాలతో తన అనుభవం అద్భుతమైంది

**-మొదటిపేజీ తరువాయి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లతో తన అనుభవం అద్భుతమైనదని మాజీ DGP జితేంద్ర అన్నారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా DGP జితేంద్ర మాట్లాడుతూ.. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం తనకు గొప్ప స్ఫూర్తినిచ్చిందన్నారు. ఇప్పుడు తెలంగాణను తమ ఇల్లుగా భావిస్తున్నామని జితేంద్ర పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు.

## ట్రంప్ మరో టారిఫ్ బాంబు.. ఈసారి దేనిమీదంటే..?

**-మొదటిపేజీ తరువాయి:** టారిఫ్‌ల విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. ఫర్నిచర్, కలపపై సుంకాల మోత మోగించారు. కలప పై 10 శాతం, కిచెన్ క్యాబినెట్‌లు , అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్ పై 25 శాతం సుంకాలను ప్రకటించారు. ఈ టారిఫ్‌లు అక్టోబరు 14 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. మరోవైపు అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై 100 శాతం దిగుమతి సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా సోమవారం ప్రకటించారు. విదేశాలలోని పోటీదారులు అమెరికన్ సినీ వ్యాపారాన్ని కొల్లగొడుతున్నారని ట్రంప్ తెలిపారు. పసిబిడ్డ నుంచి చాక్లెట్ చోరీ చేసిన విధంగానే ఇతర దేశాలు అమెరికా సినీ నిర్మాణ వ్యాపారాన్ని చోరీ చేస్తున్నాయి అని ట్రంప్ ఆరోపించారు.

## భయపెట్టే రాజకీయాల్ని ఆపండి : రాహుల్ గాంధీ

**-మొదటిపేజీ తరువాయి:** లడఖ్ ప్రజలతో చర్చలు జరపాలని కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ మంగళవారం కేంద్రాన్ని కోరారు. ఈ సందర్భంగా హింసను ప్రేరేపించే, భయపెట్టే రాజకీయాలను ఆపమని కేంద్రాన్ని రాహుల్ కోరారు. లడఖ్‌లో ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై నిష్పక్షపాత న్యాయవిచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. మరణించిన వారిలో సైనికుల కుటుంబానికి చెందిన వారు కూడా ఉన్నారని రాహుల్ ఎత్తిచూపారు. 'తండ్రి సైనికుడు. కొడుకు కూడా సైనికుడే. వారి రక్తంలో దేశభక్తి ప్రవహిస్తోంది. అయినప్పటికీ లడఖ్ కోసం, అతని హక్కుల కోసం నిలబడినందుకు బిజెపి ప్రభుత్వం ధైర్యవంతుడైన కొడుకుని కాల్చి చంపింది. ఆ తండ్రి కళ్లు కన్నీరుకారుస్తూ ఒకే ఒక ప్రశ్నను అడుగుతున్నాయి. దేశానికి సేవ చేసినందుకు ఈరోజు దక్కిన ప్రతిఫలం ఇదేనా?అని.. లఖడలో బిజెపి చేసిన ఈ హత్యలపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలని మేము డిమాండ్ చేస్తున్నాము. దోషులకు కఠినమైన శిక్ష విధించాలి. మోడీజీ మీరు లడఖ్ ప్రజలను మోసం చేశారు. లడఖ్ ప్రజలు తమ హక్కుల కోసం డిమాండ్ చేస్తున్నారు. మీరు ఇప్పటికైనా హింసను, భయపెట్టే రాజకీయాలను ఆపండి' రాహుల్ తన ఎక్స‌ పోస్టులో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ 'బాకీ కార్డును విడుదల చేసిన హరీశ్‌రావు

**-మొదటిపేజీ తరువాయి:** మంగళవారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ 'బాకీ కార్డు ను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలవుతున్నా ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. మాటిమాటికీ మహిళలను కోటీశ్వరులను చేస్తానంటూ మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోని వర్గమంటూ లేదని విమర్శించారు. తెలంగాణలో ఆరుగ్యారంటీలు అమలు చేస్తున్నామంటూ బిహార్ ప్రజలను కూడా రాహుల్‌గాంధీ మోసం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతీరైతుకు రూ.75 వేలు, ప్రతీ మహిళకు రూ.44 వేలు కాంగ్రెస్ బాకీ పడిందన్నారు. అధికారంలోకి వచ్చి 22 నెలలువుతున్నా ఒక్క హామీని నెరవేర్చలేదని, అదే విషయాన్ని కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ఎండగడతామన్నారు. రానున్న రోజుల్లో ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పార్టీకి ఉరితాడు కాబోతుందన్నారు. ఇందుకోసం భారాస నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని, పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ప్రతీఇంటికీ ఈ కార్డును అందజేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను వివరించాలన్నారు. కార్డుపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. ఒక్కొక్కరికీ ఎంత బాకీ పడ్డారో ఇచ్చాకే కాంగ్రెస్ నాయకులు ఓట్లడగాలన్నారు.

## హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా.. బీఆర్ఎస్‌పై మహేష్ గౌడ్ ఫైర్

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల పాల్జేశారని ఆరోపించారు. కేసీఆర్ చేసిన బాకీలను తమ ప్రభుత్వం కడుతోందని చెప్పుకొచ్చారు. మిగులు తెలంగాణ రాష్ట్రాన్ని బాకీ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు మహేష్ కుమార్ గౌడ్. అని బీఆర్ఎస్ నాయకులు అంటుంటే జనాలు నవ్వుతున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం బాకీ పడినట్లా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా.. అని నిలదీశారు. తెలంగాణ ప్రజల ఆత్మహత్యలకు కారణం కేసీఆర్ ప్రభుత్వమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు డ్రామాలు చేస్తే ప్రజలు తిరుగబడతారని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి పదేళ్లు కాపురం చేశారని ఆక్షేపించారు. ఇప్పటికీ బీఆర్ఎస్, బీజేపీ కలిసే ఉన్నాయని విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు.. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారే చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## బిఆర్ఎస్ సర్కారు బాకీలు మేము చెల్లిస్తున్నాం: మహేష్ కుమార్ గౌడ్

**-మొదటిపేజీ తరువాయి:** బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అప్‌డేట్.. తుది ఓటర్ల జాబితా విడుదల

**-మొదటిపేజీ తరువాయి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.

## బిజెపి నేత విజయ్ కుమార్ మల్హోత్రా కన్నుమూత

**-మొదటిపేజీ తరువాయి:** ప్రముఖ బిజెపి నేత విజయ్ కుమార్ మల్హోత్రా(93) మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఆయన ఢిల్లీ బిజెపి తొలి అధ్యక్షుడు, అంతేకాక ఢిల్లీ నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచారు. న్యూఢిల్లీ: ప్రముఖ బిజెపి నేత విజయ్ కుమార్ మల్హోత్రా(93) మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఆయన ఢిల్లీ బిజెపి తొలి అధ్యక్షుడు, అంతేకాక ఢిల్లీ నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచారు. గత కొంతకాలంగా ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. ఢిల్లీ బిజెపి నాయకులలో ఆయన ప్రముఖుడు. ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా పనిచేశారు. 2008 ఎన్నికల్లో బిజెపి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆయన్ని చూయించారు. నాడు షీలా దీక్షిత్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది. ఆయనకు నివాళులు ఘటించేందుకు ఆయన పార్థీవ శరీరాన్ని పండిత్ మార్గ్‌లోని బిజెపి కార్యాలయంలో అక్టోబర్ 1న మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు ఉంచనున్నారు. తరువాత ఆయన అంత్యక్రియలు లోధి రోడ్డులోని శ్మశానవాటికలో జరుగనున్నది. నా వాళ్లపై ఎందుకు.. నాపై కక్ష తీర్చుకోండి: విజయ్ మల్హోత్రా మరణంపై ప్రధాని నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ సంతాపం ప్రకటించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి.నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా ఆయనకు నివాళులు అర్పించారు. 'జన్‌సంఘ్ మొదలుకుని బిజెపి ఏర్పడే దాక విజయ్ మల్హోత్రా జాతీయవాదానికి ఓ ఉదాహరణగా ఉండేవారు, ఆయనలో వ్యవస్థీకరణ నేర్పులు, క్రమశిక్షణ ఉండేవి' అని రేఖా గుప్తా తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 'ప్రముఖ బిజెపి నాయకుడి మృతి హృదయ విధారకం' అని మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు.. వీసీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు

**-మొదటిపేజీ తరువాయి:** ఇప్పటి వరకు జరిగిన అన్ని పండుగలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిపామని తెలిపారు. హైదరాబాద్ పోలీసులు సెన్సేషనల్ కేసులు చేధించారని కొనియాడారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక సిటిజన్ ఒక పోలీస్ ఆఫీసర్ అని నొక్కిచెప్పారు. పౌరులు సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని ఆకాంక్షించారు. పీపుల్స్, ఫ్రెండ్లీ పోలీసుకు తెలంగాణ పోలీసులు మారుపేరని కీర్తించారు. పీపుల్ వెల్ఫేర్ పోలీసుగా తయారు చేస్తామని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య ఉందని చెప్పుకొచ్చారు. పీపుల్ వెల్ఫేర్ పోలీస్ కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్దామని తెలిపారు. హైదరాబాద్ విశ్వ నగరం.. మనకు డ్రగ్స్ పెద్ద సమస్య అని వెల్లడించారు వీసీ సజ్జనార్. డ్రగ్స్‌పై ఉక్కుపాదం 'డ్రగ్స్‌పై, రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపుతాం.. పీడీ యాక్టులు పెడతాం. అంతకు ముందు డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారి కేసులు పున: పరిశీలిస్తాం. నిందితులకు సంబంధించిన డేటా బేస్ తయారు చేస్తాం. ఈగల్ టీంని మరింత బలోపేతం చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం కూడా డ్రగ్స్‌పై సీరియస్‌గా ఉంది. డ్రగ్స్‌ని అరికట్టడమే హైదరాబాద్ పోలీసులు టాప్ ప్రయారిటీ. రోజుకో కొత్త రకం సైబర్ కేసులు నమోదు అవుతున్నాయి. ప్రజలు సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ లాంటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డబ్బు ఎవరికీ ఊరికే రాదు.. అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. సైబర్ నేరాల పై ప్రజల్లో అవగాహన పెరగాలి. సే నో టు డ్రగ్స్ అంటూ నేను మొదలు పెట్టిన క్యాపెయిన్ విజయవంతం అయింది. బెట్టింగ్ యాప్‌లు బ్యాన్ అయ్యాయి.. జనాల్లో అవగాహన పెరిగింది. ఆన్‌లైన్ బెట్టింగ్, ప్రజలకు హాని కలిగించే యాప్‌లను ఎవరూ ప్రమోట్ చేయొద్దు. కల్తీ ఆహారం పెద్ద సమస్యగా మారింది. ఈ అంశాలపై సమగ్ర దృష్టి సారిస్తాం. ఆహారంలో కల్తీ చేసే గ్యాంగ్‌లపై ఉక్కుపాదం మోపుతాం. ట్రాఫిక్ సమస్య రోజు రోజుకూ జటిలం అవుతోంది. జీఎస్టీ తగ్గడంతో వాహనాల సంఖ్య పెరిగాయి. ట్రాఫిక్‌పై లాంగ్ టర్మ్ లక్ష్యం పెట్టుకుని పని చేస్తాం' అని వీసీ సజ్జనార్ తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్‌లపై దృష్టి సారిస్తాం.. 'ట్రాఫిక్ నేపథ్యంలో ప్రజల సమయం సేవ్ చేయడానికి, ప్రజల ఆరోగ్యం కోసం పని చేస్తాం. ప్రమాదకరంగా మారిన డ్రంకెన్ డ్రైవ్ లపై దృష్టి సారిస్తాం. డ్రంకెన్ డ్రైవ్ చేసేవారు సూసైడ్ బాంబ్ లాంటి వారు. డ్రంకెన్ డ్రైవ్‌లపై తనిఖీలు ముమ్మరం చేస్తాం. ఏఐ గ్రీవెన్స్ విధానాన్ని తీసుకొస్తాం. డ్రోన్స్, ఏఐ టెక్నాలజీ వినియోగంపై స్టడీ చేస్తాం.. డ్రోన్స్ టెక్నాలజీ, ఏఐ సాంకేతికతతో పోలీసులకు శిక్షణ ఇస్తాం. ఆడపిల్లలు , చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు. ఆడపిల్లల జోలికి వచ్చే ముందు ఇంట్లో తల్లి, పిల్లలను గుర్తు తెచ్చుకోవాలి. డయల్ 100 నెంబర్‌ని ఇంప్రూవ్ చేసే అంశాలపై ఆలోచిస్తాం.. సీసీటీవీలు ఏర్పాటు చేస్తాం. సీసీటీవీల ఏర్పాటుతో బయటి నుంచి క్రిమినల్ గ్యాంగ్‌లు రావడం ఆగిపోయాయి. ప్రతి బిల్డింగ్‌లో సీసీటీవీలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతాం. హైదరాబాద్ పోలీసులు ఎక్కువగా కష్టపడుతారు. వారి సంక్షేమాన్ని టాప్ ప్రయారిటీగా తీసుకుంటాం. ఉత్తమ విధులు నిర్వర్తించిన పోలీసులను గుర్తిస్తాం.. రివార్డులు ఇస్తాం. ప్రజల వెంట హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారు. ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను.. సోషల్ మీడియాలో ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం, కించపరచటం మంచిది కాదు తప్పకుండా చర్యలు ఉంటాయి. సివిల్ మ్యాటర్‌తో ఇల్లీగల్ యాక్టివిటీస్‌లో పాలు పంచుకునే పోలీసులపై తప్పక చర్యలు ఉంటాయి. శాంతి, మత సామరస్యానికి హైదరాబాద్ పెట్టింది పేరు. గంగ జమున సంగమం అనే కాన్సెప్ట్‌తో ముందుకెళ్తాం' అని వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.

## సీపీగా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్..

**-మొదటిపేజీ తరువాయి:** డ్రగ్స్ మత్తు వదిలిస్తామన్నారు. సైబర్ కేటుగాళ్ల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు సీపీ సజ్జనార్. డబ్బులు ఊరికే ఎవ్వరూ ఇవ్వరు.. ప్రజలు సైబర్ మోసాగాళ్లు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సైబర్ క్రైం కట్టడికి మరిన్న చర్యలు చేపట్టనున్నట్లు సీపీ చెప్పారు. ఆన్ లైన్ బెట్టింగ్, ఫేక్ యాప్ పై నిఘా పెంచుతామన్నారు సీపీ. సిటీలో మహిళ భద్రతకు ఎక్కువ ప్రియార్టీ ఇస్తామన్నారు. డ్యూటీలో పోలీసులు మరింత అలెర్ట్ గా ఉండాలని కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశించారు. హైదరాబాద్‌లో నేరాల కట్టడికి అనేక చర్యలు చేపడతాం. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల యువత బాగా చెడిపోతోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌నకు ప్రమోషన్ చేయవద్దని వీఐపీలను కోరుతున్నా. డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దు. అరుదైన వ్యాధులకు ఔషధాలు అంటూ చేసే మోసాలూ పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ మోసాలు చేసేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది. కల్తీ ఆహరంపై ప్రతేక దృష్టి పెడతాం, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం. మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్? వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

## అబ్దుల్లాపూర్ మెట్‌లో రూ. 6 కోట్ల గంజాయి పట్టివేత..

**-మొదటిపేజీ తరువాయి:** ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. కాగా, తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. ను తనిఖీ చేయగా.. ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, ను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# వీణవంక లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యాదవుల బతుకమ్మలు







**-పోటాపోటీగా పేర్చిన 3 బతుకమ్మలు..**

**-సద్దుల బతుకమ్మ వేడుకల్లో సెల్ఫీల సరదాలు..**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సబ్బండ వర్గాల సకల ప్రజలందరూ,సాయంత్రం సమయాన తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను, బతుకమ్మ ప్రాంగణాల వద్దకు తీసుకువచ్చి,బతుకమ్మ పాటలు పాడుతూ, అక్క చెల్లెలు కోలాటం ఆడుతూ సంతోషంగా గడిపారు. సద్దుల బతుకమ్మ వేడుకలలో వీణవంక గ్రామంలో మూడు పెద్ద బతుకమ్మను ప్రత్యేక ఆకర్షణ నిలువగా, అందులో ఒకటి గెల్లు కొమురయ్య , రెండవది ముష్క శ్రీనివాస్, మూడవది ముష్క రంజిత్ కాగా, ఈ ముగ్గురు యాదవ కులస్తులు కాగా, పోటాపోటీగా కొన్ని సంవత్సరాలుగా పెద్ద బతుకమ్మను పేరుస్తూ, తమ టాక్టర్లు అలంకరించుకొని, సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకొని, గ్రామపుర వీధుల గుండా బతుకమ్మ ప్రాంగణాలకు తీసుకురావడం వీణవంక గ్రామ ప్రజల మన్ననలను పొందుతున్నారు. ఒకేసారిగా 3 పెద్ద బతుకమ్మలు బతుకమ్మ ప్రాంగణానికి రాగానే, యువతులు,యువకులు, పిల్లలు, గ్రామస్తులు ఆకర్షణకులోనే తమ సెల్ ఫోన్లలో సెల్ఫీలు దిగుతూ ఆనందంగా గడిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా భక్తిశ్రద్ధలతో పెద్ద బతుకమ్మలను పేర్చడం జరిగిందని, వీణవంక గ్రామస్తులకు, అక్కాచెల్లెళ్లకు బతుకమ్మ దీవెనలతో పాడిపంటలతో, సకల ఐశ్వర్యాలతో తులతూగుతూ, ఆయురారోగ్యాలతో, కుటుంబ సమేతంగా గౌరీ దేవత అనుగ్రహంతో వీణవంక ప్రజలు సుఖ సంతోషాలతో విరజిల్లాలన్నారు.రాత్రి 9:00 గంటలతర్వాతమహిళలందరూ, బతుకమ్మలను దగ్గర్లోని చెక్ డ్యామ్ లో ప్రవహిస్తున్న గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. గంగమ్మ ఆశీర్వాదం ఉండాలని గంగా జలాన్ని తీసుకొని తమ కుటుంబ సభ్యులపై చల్లుకున్నారు.అనంతరం వెంట తీసుకెళ్ళిన నైవేద్యాలను వాయనంఇచ్చిపుచ్చుకున్నారు. భక్తులందరూ చల్లగా వర్థిల్లాలంటూ సద్దుల బతుకమ్మను కుటుంబ సమేతంగా వేడుకున్నారు.

# దీక్ష భూమి కి తరలి రండి



వాంకిడి ,సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):-

అక్టోబర్ 2న నాగపూర్ దీక్ష భూమిలో జరిగే చమ్మచక్కన పరివర్తన్ జాతీయ కార్యక్రమానికి ఆసిఫాబాద్ జిల్లాలోని 15 మండలాల నుంచి బౌద్ధులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా వాంకిడి మండలంలోని బెండార గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు .మంచిర్యాల జిల్లా నుంచి బయలుదేరిన ధర్మ యాత్ర గ్రామానికి చేరుకొని అవగాహన కల్పించింది. గ్రామస్తులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ, బుద్ధుడు మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్రను పిల్లలకు చదివించాలని కోరారు. బుద్ధ-అంబేద్కర్ ఆలోచనలతో జీవితం సార్థకంగా మార్చుకోవాలని పిలుపు ఇచ్చారు. జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కర్, యశ్వంత్ మహారాజ్, దుర్గం శ్యాం రావు, గుడిసెల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మాన్ నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక



తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మానగర్ బిహెచ్ఎల్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తాజా మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్ ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ వైభవంతో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. మహిళలు అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చి కలసికట్టుగా ఆడుతూ, పాడుతూ సాంప్రదాయ గీతాలతో ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పారు. బతుకమ్మ ఆడిన అనంతరం బతుకమ్మలను ఊరంతా ఊరేగింపుగా తీసుకెళ్లి, పల్లెపుల్లల పాటలతో హర్షోల్లాసాల మధ్య సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా చిట్టి ఉమేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఈ పండుగ ద్వారా సామాజిక సమైక్యత, సాంప్రదాయ సంస్కృతి తరతరాలకు చేరుతుందని తెలిపారు. సందర్భంగా కాలనీవాసులు ఒకరికి ఒకరు పూలతో బతుకమ్మలు అందించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లలు, యువతులు, వృద్ధులు అందరూ సమానంగా పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఆతిథ్యం ఇచ్చిన టీపీసీసీ ఎన్నారై కన్వీనర్ ఎల్లమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



అమెరికాలోని నార్త్ కరోలినా లోని చార్లేట్ లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి టిపీసీసీ ఎన్నారై కన్వీనర్ నరేందర్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు వారి నివాసానికి విచ్చేసి వారు ఎర్పాటు చేసిన లంచ్ టైం గెట్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొని స్తానిక ఎన్నారై లతో అబిప్రాయాలను పంచుకున్నారు.

# సండే మార్కెట్లో కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక



రామచంద్రాపురం సండే మార్కెట్ ప్రాంగణంలో కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఘనంగా పూజించి, ఆడిపాడుతూ సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించారు. వేలాది మంది మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జానపద, సంగీత బృందాలు ఆలపించిన బతుకమ్మ గీతాలకు అనుగుణంగా మహిళలు బతుకమ్మ ఆడి ఆనందించారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి నిర్వాహకులు ప్రథమ బహుమతిగా రూ.20 వేల నగదు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేల నగదు, తృతీయ బహుమతిగా రూ.10 వేల నగదు అందజేశారు. అనంతరం బతుకమ్మలను భారీగా రాయసముద్రం చెరువులో నిమజ్జనం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. వేడుకలు సజావుగా సాగేందుకు స్థానిక పోలీసు శాఖ సమగ్ర బందోబస్తు చేపట్టింది.

# సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు

వాంకిడి ,సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ సోమవారం రాత్రి చిన్న వాంకిడి, అకిని గ్రామాలను సందర్శించి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక అని తెలిపారు.మహిళలు పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ, కోలాటాలు ఆడి ఉత్సాహంగా పాల్గొన్నారు.యువ నాయకుడి రాకతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.గ్రామ పటేల్ సుభాష్, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ గుండమ్మ చెరువు పై పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ,పెద్దపల్లి పట్టణంలోని ట్యాంక్ బండ్ పై పురపాలక సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల ఏర్పాట్లు ఘనంగా ఏర్పాటు చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ అమ్మవారి దయ,ఆశీస్సులు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలని కోరుకుంటూ, పెద్దపల్లి నియోజకవర్గ పట్టణ ప్రజలందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,మున్సిపల్ ఏ.ఈ.సతీష్,ఆర్.ఐ.మనోహర్ మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శిశువుకు ఫిక్స్ స్పందించిన ఎస్సై

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30




హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మాక్షి దేవాలయం ప్రాంతంలో జరుగుతున్న సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఏడాది వయస్సు ఉన్న శిశువుకు సడన్గా ఫిక్స్ వచ్చింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న హనుమకొండ ఎస్ ఐ ప్రశాంత్ సకాలంలో స్పందించారు శిశువును తన ద్విచక్ర వాహనం పై స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. పోలీసులు స్పందించిన తీరు పట్ల శిశువు తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సదాశివపేట సెప్టెంబర్ 29( తెలంగాణ పత్రిక)



పట్టణంలోని 23 వ వార్డు దత్తాత్రేయ నగర్ కాలనీలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. వార్డులోని మహిళలు అందరూ వివిధ రకాల పూలతో తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మను పేర్చి, పూజలు నిర్వహించి మహిళలందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో కోలాటాలతో బతుకమ్మ సంబరాలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సతీమణి చింతా అరుణ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వార్డ్ మాజీ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగురంగుల పూలను ఒకే దగ్గర చేర్చి బతుకమ్మను పేర్చి పూల పండుగ అని అన్నారు. నవరాత్రులలో బతుకమ్మలను పేర్చి మహిళలందరూ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలతో వేడుకలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. వార్డులో మహిళలందరినీ ఒక దగ్గర చేర్చి బతుకమ్మ పండుగ చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్న. ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలు వార్డులో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు చౌదరి ప్రకాష్, విద్యాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అర్జున్ గౌడ్, చిక్కుల మల్లేశం, వార్డు పెద్దలు,మహిళలు,యువతి యువకుకు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్స్ సమస్యలను పరిశీలించాలి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30

నూతనంగా ఇంటర్మీడియట్ విద్య అర్జెంటుగా బాధ్యతలు స్వీకరించిన గోపాల్ ను 1145 సంగం గెస్ట్ లెక్చరర్స్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గెస్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దపల్లి తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, కరుణాకర్, సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సతీమణి పులిమామిడి మమత



సదాశివపేట, సెప్టెంబర్ 29,(తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పులిమామిడి మమత తమ వార్డు సభ్యులందరితో కలిసి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకును నేర్పేదని, తెలంగాణ సంసృతి ఉట్టిపడేలా రంగు రంగుల పూలను ఒకే దగ్గర చేర్చి తయారు చేసే పూల పండుగ అని తెలియజేశారు. దసరా నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు బతుకమ్మలను పేర్చి మహిళలందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో, కోలాటాలతో బతుకమ్మ సంబురాలను కన్నుల పండుగగా జరుపుకుంటామని వారు తెలియ జేశారు. చివరి రోజున పెద్ద ఎత్తున సద్దులబతుకమ్మలను తయారు చేసి చెరువుల దగ్గరకు తీసుకొని వెళ్లి గౌరమ్మను పసుపుతో తయారుచేసి బతుకమ్మలో అమర్చి బతుకమ్మలను ఆడి తదుపరి, మహిళలందరిని సంతోషంగా, చల్లంగా చూడమని, పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ మళ్ళీ వచ్చే ఏడాది రమ్మని సంతోషంగా ఆ బతుకమ్మలను చెరువులో నిమర్జనం చేస్తామని పులిమామిడి మమత పత్రికా ముఖంగా తెలియపరిచారు. ఇట్టి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆడపడుచులందరికి వారు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో తన కుమార్తె పులిమామిడి మాధవి, స్వరూప, అరుణ, తాలెల్మ రాణి, విజయ, వైట్ల అపర్ణ, లక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఖమ్మం అడిషనల్ డీసీపీ రామానుజానికి కాంగ్రెస్ నాయకుల సన్మానం



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : ఖమ్మం పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బొజ్జా రామానుజాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీపీని శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. నగర పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలని కోరుతూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రామానుజం అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ భాయ్, ఉమ్మి నేని కృష్ణ.ఒంటికొమ్ము శ్రీనివాస రెడ్డి, చల్లా రామకృష్ణ రెడ్డి, మొగిలిచర్ల సైదులు, వలీ తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

-దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ...

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పాల్గొన్నారు. మామిడాలపల్లి, రెడ్డిపల్లి, వీణవంక, నర్సింగాపూర్ గ్రామాలలో సోమవారం జరిగిన సద్దుల బతుకమ్మ సంబరాలలో బతుకమ్మ ఆడుతున్న అక్కాచెల్లెళ్లకు నమస్కరిస్తూ, కాంగ్రెస్ వైభవాన్ని వెలుగెత్తి చాటుతూ, అక్కా చెల్లె అంటూ సరదాగా పలకరిస్తూ, అమ్మ అయ్య అంటూ వృద్ధులను సైతం పిలుస్తూ, యువకులను చిరునవ్వుతో కరచాలనం చేస్తూ , మండలంలో సుడిగాలి పర్యటనను కాంగ్రెస్ నాయకులలో కొత్త ఉత్తేజాన్ని నింపింది. రెడ్డిపల్లి గ్రామంలో మహిళలతో బతుకమ్మ ఆడుతూ గ్రామ ప్రజల్లో సంతోష సంబరాలను నింపారు. అంతేకాక



నర్సింగాపూర్ గ్రామంలో దుర్గ మాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో ప్రత్యేకంగా మామిడాలపల్లిలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొని, హనుమాన్ టెంపుల్ లోని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సిద్ధంగా



ఉండాలని పిలుపునిచ్చారు. వీణవంక మండలానికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాకతో కాంగ్రెస్ నాయకులలో, యువ నాయకులలో ఉత్సాహం రెట్టింపు అయింది. ఈ బతుకమ్మ సంబరాలలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తో పాటుగా, సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, చింతల శ్యాంసుందర్ రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి యువ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ లో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

-మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ..

-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పుర ప్రముఖులు..

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

సద్దుల బతుకమ్మ సంబరాలు అమిన్ పూర్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్పూర్ పెద్ద చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు జానపద గీతాలతో పాటు మహిళల బతుకమ్మ పాటలు కార్యక్రమానికి వన్నెతెచ్చాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి ఏటా అమీన్పూర్ ప్రాంతంలో అందరినీ



ఆహ్వానిస్తూ బతుకమ్మ కార్యక్రమం నిర్వహి స్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డిని అభినందించారు. అనంతరం పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆశీస్సులు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో గత ఐదు సంవత్సరాల పాటు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో అమీన్పూర్ ను అభివృద్ధి బాటలో



తీసుకొని వెళ్తామని తెలిపారు. అక్టోబర్ రెండో తేదీ విజయదశమి సందర్భంగా అమీన్పూర్ పెద్ద చెరువు కట్ట పైన రావణ దహనం కార్యక్రమం తో పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హాజరైన మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, తదితరులు.

# పటాన్చెరులో అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై సోమవారం సాయంత్రం నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వేలాదిమంది మహిళలు హాజరై తమ బతుకమ్మలతో పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించారు. జానపద గాయకుల బృందం ఆలపించిన బతుకమ్మ పాటలకు అనుగుణంగా మహిళలు బతుకమ్మ ఆడుతూ ఆ పరిసరాలను



అలరించారు. హాస్యనటుడు బిత్తిరి సత్తి వినోదాత్మక ప్రదర్శనలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన ఈ వేడుకలు రాత్రి 11 గంటల వరకు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడంలో పటాన్చెరు ప్రజల మద్దతు అపూర్వం. జీవితాంతం ప్రజలకు మా కుటుంబం రుణపడి ఉంటుంది అని తెలిపారు. గత 14 సంవత్సరాలుగా బతుకమ్మ వేడుకల్లో భాగస్వామ్యమవుతూ ప్రజల ఆనందాన్ని పంచుకుంటున్నామని గుర్తుచేశారు. విజేతలకు



నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి 20,000, ద్వితీయ బహుమతి 15,000, తృతీయ బహుమతి 10,000 అందజేయగా, 10 మంది మహిళలకు పట్టు చీరలు కూడా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, వారి కుమార్తె, కోడలు, మనుమరాల్లు కూడా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి ఉత్సవానికి మరింత అందం తెచ్చారు. సంభరాల విజయవంతం కోసం పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో సిఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్‌లు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఖమ్మం రైల్వే కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





-తొమ్మిదో రోజు ముగిసిన వేడుకలు..కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేత.

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్డు నెంబర్ మూడు నాలుగు ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి సద్దులబతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా తొమ్మిదో రోజు చివరి రోజు కావడంతో వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళా మణులు పువ్వులతో బతుకమ్మను అలంకరించి చేసిన ఆటపాటలో నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలు సందర్భంగా మొదటి రోజు,ఐదో రోజు,తొమ్మిదో రోజు బతుకమ్మ వేడుకలకు బతుకమ్మలను ముస్తాబు చేసి పూలతో అలంకరించి ఆకట్టుకున్నటువంటి బతుకమ్మలను జడ్జీలు సెలెక్ట్ చేసి బహుమతులను అందించే విధంగా తీర్మానం చేశారు.ఈ సందర్భంగా రైల్వే కాలనీ ప్రముఖ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.ఈ వేడుకల్లో కాలనీలోని ప్రముఖులు మహిళా మణులు చిన్నలు పెద్దలు, కులాలు, మతాలు, రాజకీయాలకతీతంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.అనంతరం బతుకమ్మలను మహిళా మణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి నిమజ్జనం చేసి వేడుకలను ముగించారు.ఈ సందర్భంగా మహిళా మణులు ఆ బతుకమ్మ దీవెనలు ఈ సంవత్సరం ప్రతి కుటుంబం పై ఉండాలని చల్లగా దీవించాలని పిల్ల పాపలను చల్లగా కాచి కాపాడాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆ బతకమ్మ దీవెనలు ప్రతి కుటుంబం పై ఉండాలని వారు ఆకాంక్షించి బతకమును కోరుకున్నారు.

# ట్రైని డిప్యూటీ కలెక్టర్ గా తౌటం రోహిత్ నేత

**- అభినందనలు తెలిపిన గౌతం ఝాన్సీ రాణి రవీందర్**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ( సెప్టెంబర్ 30 )



కమలాపూర్ మండల కేంద్ర ముద్దుబిడ్డ తౌటం రోహిత్ ఇటీవల టి జి పి ఎస్ సి ప్రకటించిన గ్రూపు 1 ఉద్యోగాల బర్తిలో రాష్ట్రంలో 13వ ర్యాంకు సాధించిన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తౌటం రోహిత్ నేత డిప్యూటీ కలెక్టర్ గా ఎన్నిక కాబడి ట్రైనింగ్ నిమిత్తం హనుమకొండ జిల్లా కు పోస్టింగ్ ఇవ్వగా కలెక్టర్ స్నేహ శబరిష్ వద్ద రిపోర్టు చేశారు. కమలాపూర్ కు చెందిన తౌటం రోహిత్ నేత తండ్రి తౌటం సురేందర్ పోలీస్ డిపార్ట్మెంట్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుండగా, తల్లి రాధిక గృహిణిగా ఉన్నారు. ఏకైక సోదరి సౌమ్య ఉన్నత విద్యాభ్యాసం కోసం యూఎస్ఏ కి వెళ్ళినారు. తౌటం రోహిత్ నేత స్కూల్ విద్యాభ్యాసం అంతా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జరగగా, ఇంటర్మీడియట్ బీటెక్ హైదరాబాదులో చదివారు. చిన్నప్పటినుండి విద్యభ్యాసంలో అత్యంత ప్రతిభ కనబరిచిన రోహిత్ నేత తన బిటెక్ పూర్తికాగానే ఒక సంవత్సరం పాటు సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసి పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో జాబు వదిలి రెండు సంవత్సరాలు సివిల్స్ మరియు గ్రూప్ వన్ కోసం కఠోర శ్రమ చేసి డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా రోహిత్ నేత మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా జాబు వదిలేసిన నన్ను నిత్యం ప్రోత్సహిస్తూ నా ఉన్నత స్థితికి నా తల్లిదండ్రులేనని ఈ సందర్భంగా ఆయన కొనియాడినారు. మధ్య తరగతి కుటుంబంలో పెరిగిన నేను, బలహీన వర్గాల కష్టాలు ప్రత్యక్షంగా చూసిన వాడినని అందుకే పేదల అభ్యున్నతి కోసం పనిచేయడం నా ఏకైక లక్ష్యమని ఈ బాధ్యతను ఒక అవకాశం మాత్రమే కాకుండా పవిత్రమైన ధర్మంగా భావిస్తున్నానని రోహిత్ అన్నారు. అలాగే, తన పరిపాలనా విధానంలో పారదర్శకత, ప్రజా సమస్యలకు సమయానుకూల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి, యువత శక్తి సద్వినియోగం, మహిళా శక్తీకరణకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల వివేకానంద నగర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు





**-సంతోషంగా ఆడి పాడిన మహిళలు**

కొడిమ్యాల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

కొడిమ్యాల మండల కేంద్రంలోని వివేకానంద నగర్ కాలనీలో మహిళలంతా బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై సంప్రదాయాన్ని చాటి చెప్పేలా ఈ ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. పట్టు వస్త్రాలు ధరించిన మహిళలు తంగేడు పువ్వులతో అలంకరించిన రంగు రంగుల బతుకమ్మలను మోసుకొచ్చి, హర్షోల్లాసంగా ఆడిపాడారు. సంప్రదాయ గీతాల నినాదాలతో ఉత్సవ వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది. వేదికపై నిర్వహించిన కార్యక్రమం అనంతరం, బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. పాటలతో, కళాకళలాడిన ఈ వేడుక పల్లెపుల్లల పండుగవైభవాన్ని ప్రతిబింబించింది. ఈ సందర్భంగా మాట్లాడిన మహిళలు, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల ద్వారా సామాజిక సమైక్యతకు, సాంస్కృతిక వారసత్వానికి పెద్ద పీట వేయవచ్చని అభిప్రాయపడ్డారు. పిల్లలు, యువతులు, వృద్ధులు అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ సంబరాలను మరింత ఘనతకు చేర్చారు. మహిళలు ఒకరికి ఒకరు పూలతో బతుకమ్మలను అందించుకుంటూ ఒకరికి ఒకరు సత్తిపిండి పెట్టుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి







**-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

నిజామాబాద్, సెప్టెంబర్ 30, (తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన దృష్ట్యా, ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ కలెక్టరేట్ లో మంగళవారం ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది అందరూ క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున పక్కాగా కోడ్ అమలయ్యేలా చూడాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను మరోమారు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఓట్ల లెక్కింపు కోసం రెవెన్యూ డివిజన్ కేంద్రాల వారీగా కౌంటింగ్ హాల్ లను గుర్తించాలని అన్నారు. కాగా, ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు..

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో జై భవాని దేవి మండలి నందు నాట్య ప్రదర్శన

తెలంగాణ పత్రిక: సెప్టెంబర్ 30.



వర్ని మండల కేంద్రంలోని శ్రీ రామాలయ ఆలయ ప్రాంగణం లో గల దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జై భవానీ దేవి మండలి దగ్గర బోధన్ శ్రీ నాట్య తరంగిని నృత్య పాఠశాల విద్యార్థులు నాట్య గురువు కర్ణం శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో తమ అంగరంగ వైభవంగా కను విందైన నృత్య అభిషేకంలో నాట్య ప్రతిభను ప్రదర్శించారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు నవ దుర్గల రూపాలను జయ జయ దుర్గేతో ఆదిశక్తి తలపించే విధంగా అనుభూతిని తమ నృత్యం ద్వారా ఆకట్టు కున్నారు. ఈ కార్యక్రమంలోని భవాని దేవి మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు గురువు కర్ణం శ్రీనివాస్, ప్రముఖులు ప్రశంసించి నాట్య విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.

## కురుమవాడ దుర్గామాత సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 30 ( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల కేంద్రంలోని కురుమవాడలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమన్ని, దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. మహ అన్నదాన కార్యక్రమానికి దుర్గామాత భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కురుమవాడ దుర్గ మాత ఉత్సవ కమిటీ సభ్యులు,వీణవంక గ్రామ ప్రజలు, భవాని మాల ధారణ స్వాములు, అమ్మవారి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి

**-జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 30

మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు. ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు గోడ వ్రాతలు,గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ.చ తప్పకుండ పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్ పి టి సి ఎన్నికలు రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో జరగనున్నాయి తెలిపారు. జై ప్రకటించిన వెంటనే ఎసిసి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించమని సిబ్బందికి అదేశించారు.

## వ్యవసాయ శాస్త్రంలోపిఏచ్ డి

-డాక్టరేట్ పొందిన గుడ్ల మహేష్ కు సన్మానం..



గొల్లపల్లి సెప్టెంబర్ 30తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గుడ్ల మహేష్ వ్యవసాయ శాస్త్రంలో పీఎచ్ డీ చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి అగ్రికల్చర్ లో డాక్టరేట్ పొందడం గర్వకారణంగా కొనియాడారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి, పాదం వెంకటేశ్, ముదిరాజ్ లయన్ యూత్ అధ్యక్షులు పిట్టల హరీష్, మడిగెల మల్లేష్, గట్టు అరుణ్, మానాల మహేందర్, బ్లజపెల్లి భీమయ్యా, ఆముదాల మదుకర్, చింతపండు తిరుపతి, చింత పండు రాజు, గుడ్ల విజయ భాస్కర్, ఎనగందుల ప్రశాంత్, పంచాయితీ కార్యదర్శి జీవన్, మ్యాదవరం ప్రశాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు



హుజురాబాద్ సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

మంగళవారం రోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసి మహా చండీ హెూమం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన -దేశిని స్వప్న కోటి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొద్దుల అరుణ రవీందర్,ఎలగందుల శ్రీహరి స్వరూప,పిట్టల శ్వేత, రమేష్, దేశిని రాధా సదానందం, భవాని భక్తులు మర్రి మల్లికార్జున్, ఉడుత వెంకటేష్,అఖిల్, ఖలీల్, సునీల్,యువశక్తి యూత్ నాయకులు మారుతి రెడ్డి, వినోద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ మల్లన్న



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు నేతలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజ్యాధికార పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చార. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజని కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ తదితరులు ఉన్నారు.

# బిమ్ పై పట్టు - ప్రగతికి మెట్టు

-గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో విజయవంతంగా ముగిసిన రెండు రోజుల కార్యశాల

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక







బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బిమ్) కేవలం త్రీడీ మోడలింగ్ మాత్రమే కాదుబీ ప్రాజెక్టు ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలన్నింటిలోనూ మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు ఉపకరించే సమగ్ర విధానం అని నిపుణులు స్పష్టం చేశారు. బిమ్‌పై పట్టు సాధిస్తే రూపశిల్పులు కేవలం సృజనాత్మకతలోనే కాకుండా, వృత్తిపరంగా అభివృద్ధి సాధించగలరని వారు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో నిర్వహించిన రెండు-దశల బిమ్ కార్యశాలలో విద్యార్థులు అత్యాధునిక డిజిటల్ డిజైన్ నైపుణ్యాలను అలవర్చుకున్నారు. మొదటి దశలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆకాంక్ష ప్రియదర్శిని శిక్షణ ఇచ్చి, స్థాయిలు, గ్రిడ్లు, గోడలు, కుటుంబాలు, వీక్షణలు, డాక్యుమెంటేషన్ వర్క్‌ఫ్లోలు వంటి బిమ్ ప్రాథమిక అంశాలను పరిచయం చేశారు. భవనాల భౌతిక, క్రియాత్మక అంశాలను డిజిటల్ రూపంలో అర్థం చేసుకునేందుకు ఇది బలమైన పునాదిగా నిలిచింది. ఏఈసీ శాస్త్ర ఇన్‌స్టిట్యూట్‌తో కలసి నిర్వహించిన రెండవ దశలో ఆటోడెస్క్ సర్టిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్, అనుభవజ్ఞుడు సతీష్ తన్నీరి శిక్షణ ఇచ్చారు. ఆయన అధునాతన సెషన్లలో విజువలైజేషన్, మెటీరియల్ అప్లికేషన్లు, ప్రొఫెషనల్ ప్రజెంటేషన్ టెక్నిక్స్‌పై దృష్టి సారించారు. డిజిటల్ మోడళ్లను ప్రభావవంతమైన ఆర్కిటెక్చరల్ కథనాలుగా మలచగలగడం కోసం విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యశాలను అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎన్. కీర్తి నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. ఆకాంక్ష ప్రియదర్శిని సమన్వయం చేశారు. రెండు రోజుల శిక్షణ ముగిసేసరికి విద్యార్థులు కేవలం సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవడమే కాకుండా, ముందుచూపు కలిగిన ఆలోచనావిధానాన్ని అలవరచుకున్నారు. భవిష్యత్తు ఆర్కిటెక్చరల్ రంగంలో రాణించేందుకు బిమ్ ఒక కీలక సాధనమని వారు గుర్తించారు.

## మండలంలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

వాంకిడి, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ స్థానాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. మండలం లో 28 గ్రామ పంచాయతీలు ఉండగా రెండు బీసీ జనరల్, ఒకటి బీసీ మహిళ, ఒకటి ఆన్ రిజర్వ్‌డ్ మహిళ, ఆన్ రిజర్వ్‌డ్ జనరల్ ఒక్క ఎస్సీ స్థానాలు కేటాయించారు. 21 స్థానాల్లో 11 స్థానాలు ఎస్టీ జనరల్ మిగిలినవి 10 ఎస్టీ మహిళా స్థానాలకు అధికారులు రిజర్వేషన్ ఖరారు చేశారు.

మండలంలోని 10 ఎంపిటిసి స్థానాలు






1. ఇందాని (ఎస్టీ జనరల్)
2. కనార్ గాం(బీసీ జనరల్)
3. ఖమాన (ఎస్టీ మహిళ)
4. ఖిరిడి (ఎస్సీ జనరల్)
5. చౌపన్ గూడ (అన్ రిజర్వ్‌డ్ మహిళ)
6. బంబార (ఎస్టీ జనరల్)
7. సోనాపూర్( బీసీ మహిళ)
8. సవాతి( బీసీ మహిళ)
9. వాంకిడి- 1 (బీసీ జనరల్)
10. వాంకిడి 2 (ఆన్ రిజర్వ్‌డ్ జనరల్)

## విశ్వ విజేత "చికితకు" ఎమ్మెల్సీ కొమురయ్య సన్మానం

-చికితకు లక్ష ఆర్థిక సాయం

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)



కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అండర్-21 విభాగం ఫైనల్‌లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్‌పై విజయం సాధించి,వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా కు చెందిన క్రీడాకారిణి తానిపర్తి చికిత,బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరేసిన చికితను ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అభినందించారు.ఆర్చరీ పోటీల్లో చికిత ప్రదర్శించిన అసాధారణమైన ప్రతిభ,అచంచలమైన విశ్వాసంతో విజయం సాధించి దేశానికి,తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు.చికిత సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం,కృషి,పట్టుదలకు నిదర్శనమని,ఈ విజయం దేశం గర్వించ దగ్గ విషయమని ఎమ్మెల్సీ కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, చికితకు లక్ష రూపాయలను ఆర్థికసాయంగా అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆడబిడ్డ క్రీడల్లో రాణించడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను కూడా అభినందించిన ఎమ్మెల్సీ,చికిత మహిళలందరికీ రోల్ మోడల్‌గా నిలిచిందని పేర్కొన్నారు.

## ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

-స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 30



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం విధితమే.రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.జిల్లాలో మొదటి విడతలో 10 మండలాలు,రెండవ విడుదల 10 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్,హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఉండేలా చూడాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు.మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల,విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడ కూడా రీ పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ , జెడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్ మెహన్ జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగింపు

వాంకిడి సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):-





స్థానిక ఎన్నికల నేపథ్యంలో వాంకిడి మండల కేంద్రంలోని పలు రాజకీయ పార్టీల నాయకుల ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ అధికారులు మంగళవారం తొలగించారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజా ప్రదేశాలలో పార్టీ ఫ్లెక్సీలు, బ్యానర్లు అనుమతి లేకుండా ఏర్పాటు చేయకూడదని గ్రామ కార్యదర్శి శివకుమార్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. ప్రజా ప్రదేశాల్లో నిబంధనలకు విరుద్ధంగా పెట్టిన ఫ్లెక్సీలు తీసివేయబడతాయని హెచ్చరించారు.

# స్థానిక సమరంతో సందడిగా మారిన పల్లెలు

-స్థానికంలో పాగా వేయడానికి ఎవరికి వారే వ్యూహారచనలు
-అధికార పార్టీ నుండి పోటీ చేస్తే గెలుపు తధ్యం అనుకుంటున్న ఆశావాహులు...
-మండల అధ్యక్షులే లక్ష్యం అంటున్న అధికార,ప్రతిపక్ష పార్టీలు....

మణుగూరు సెప్టెంబర్ 29, తెలంగాణ పత్రిక.






స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి నోటిఫికేషన్ ప్రకటించడంతో పినపాక నియోజకవర్గంలోని పల్లెలలో సందడి వాతావరణం నెలకొంది.మొదటగ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని అధికారులు ప్రకటించడంతో పోటీపై ఆసక్తి కనబరుస్తున్న గ్రామస్థాయి ఆశావాపులు నియోజకవర్గ నాయకుల దగ్గర పైరవులు మొదలుపెట్టారని తెలుస్తుంది. నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సమరంలో ఎలాగైన పాగా వెయ్యాలని అధికార మరియు ప్రతిపక్ష పార్టీలు ఎవరికి వారే వ్యూహారచనలు చేస్తున్నాయి. పోయిన ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలలో నియోజకవర్గంలోని ఏడు మండలాలలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా మండల అధ్యక్షులను సొంతం చేసుకోవాలని, బలమైన గెలిచే అభ్యర్థులను వడపోస్తున్నట్టు సమాచారం.ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల తదనంతరం వెనువెంటనే సర్పంచ్ ఎన్నికలు కూడా ఉండడంతో వాటిపై కూడా పార్టీలు రిజర్ వేశాయి. గ్రామాలలో ఈసారి స్వతంత్ర అభ్యర్థులు కూడా భారీగానే నామినేషన్ వేస్తారని అక్కడక్కడ వినికిడి.ఏది ఏమైనా కానీ అక్టోబర్ రెండు దసరా వెళ్లిన రెండు నెలలు మాత్రం గ్రామాలలో ఎన్నికల పండగ వాతావరణం నెలకొంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ :30 (తెలంగాణ దిన పత్రిక)

నిర్మల్ జిల్లా గోదావరి నది తీరాన ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, చదువుల తల్లిగా కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని మంగళవారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి , మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి , చిలప్ చెడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేషసాయి రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి , మాజీ జడ్పీటీసీ పల్లె జయ శ్రీ , ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, చంద్రం కృష్ణ గౌడ్, శివ్వపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కౌడ శ్రీనివాస్ గుప్తా, కూర్మ లక్ష్మణ్, కిషోర్ గౌడ్, శ్రీనివాస్ రావు, జంగం వెంకటేష్, శివరామ్ గౌడ్, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వలసలు మొదలయ్యాయి

-సారే కావాలంటున్నారు.
-కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి 200 మంది చేరిక.

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :



రాష్ట్రంలో సారే కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటూ ఆలేరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభిమానంతో వలసలు మొదలయ్యాయని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలన మీద విసుకు చెందే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామన్నారు. మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం ఇచ్చేది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ రవి, మాజీ సర్పంచ్ రజిని, రేణుక నిరోషా ,స్వామి, గణేష్, అంజయ్య తో పాటు 200 మంది కాంగ్రెస్ పార్టీకి రాజనామా చేసి బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ , మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామనర్సయ, మాజీ ఏఎంసీ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్య శ్రీ, మాజీ ఉపసర్పంచ్ కంథీ మహేందర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, సిద్దేశ్వర్, రవి ,బాలయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం



నూతనకల్, సెప్టెంబర్ 30,(తెలంగాణ పత్రిక)

నూతనకల్ మండలం లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎర్రపహాడ్ గ్రామపంచాయతీ లో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో L.చరణ్ నాయక్. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతు క్షయవ్యాధి త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం, 2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం అని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈరోజు ఎక్సరే శిబిరంలో 90 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమాంజలి MLHP,దీపిక MLHP, ఆనంద్ గౌడ్ HA , టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, కళావతి HA, జయమ్మ second ANM మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసిన మున్నూరు కాపు సంఘ సభ్యులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30





ఈరోజు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా సిరికొండ గ్రామ మున్నూరు కాపు సంగం సభ్యులు కలిసి మున్నూరుకాపు ఫంక్షన్ హాలో అదనపు షెడ్డు నిర్మానానికి నిధులు అడగగా వారు శానుకూలంగా స్పందించి నిధుల మంజూరు చేస్తా అని చెప్పడం జరిగింది సంతోషం వ్యక్తం చేసిన సంఘ సభ్యులు శ్రీ బండి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి,బద్రి సత్యం,ప్రతాప్,అనీల్,సంగం అధ్యక్షులు చుక్క మురళి,సభ్యులు చుక్క అశోక్,నీలి భూమారెడ్డి, చుక్క గంగాధర్,తోట బక్కన్న, చుక్క లింగం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమడూరులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

-మహా అన్న ప్రసాద వితరణ



దేవరుప్పుల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్దమడూరులో మంగళవారం శ్రీ దుర్గా మాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరిగాయి. అనేకమంది మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని పునీతులయ్యారు. అదేవిధంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు దుబ్బ లక్ష్మి ప్రసన్న రాజశేఖర్ గౌడ్, పెద్దగొని రాజు కారుపోతుల సందీప్, గంగపురం రమేష్, బుక్క రమేష్ , మాన్యపు బిక్షపతి, చందగిరి సంపత్, శీలం మహేందర్, కొంతం శ్రీనివాస్, సుంకరనేని కోటేశ్వరరావు , మోడపెల్లి సోమన్న , కాసాని సత్యనారాయణ, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవు

-పేదల భూమీ కబ్జా ప్రయత్నం - అట్రాసిటీ కేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్
-ఇదివరకే పలు కేసులలో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తి
-రౌడీయిజం చేసే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు, ప్రజలకు న్యాయం చేసే దాకా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని హామీ.
-నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ, పేద ప్రజల భూములను కబ్జా చేయాలనుకున్న వారిపై కఠిన చర్యలు
-ఫోర్జరీ, దౌర్జన్యం, చీటింగ్ కేసులలో ప్రజలు నిర్భయంగా పోలీసు వ్యవస్థని సంప్రదించవచ్చు.
-ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30



మంగళవారం స్థానిక ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి ఒక పాత్రికా ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు, ఆదిలాబాద్ లో ఎలాంటి ఫోర్జరీలకు, భూ అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడిన వారిపై, ప్రభుత్వ ప్రైవేటు భూములను ఆక్రమించే ప్రయత్నం చేసే వారి పట్ల చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న దళితుల భూస్వాధీన ప్రయత్నం , ప్రాణహానీ, బెదిరింపులు కేసులో నిందితుడు ఉష్కం రాఘుపతి వయసు: 41 ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని 29.09.2025 సాయంత్రం 5:20 గంటలకు ఆదిలాబాద్ లో అరెస్టు చేయడం జరిగిందని, తదుపరి న్యాయమూర్తి ఆదేశాల మేరకు జ్యూడిషల్ రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు.

### కేసు వివరాలు

ఈ కేసు మావల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 254/2025 గా నమోదు చేయబడింది. ఫిర్యాదు దారుడు ఎరే నదిపి గంగన్న (వయసు: 53, వృత్తి: రైతు, కులం: ఎస్సీ, నివాసం: మావల) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. 2025 జూన్ 5వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో మావల గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో ఈ ఘటన జరిగింది. నేర వివరాలు బాధితులు ( గంగన్న, ఎరే లక్ష్మి) అసైన్డ్ పట్టా భూములను ఆరు సంవత్సరాల క్రితం (2019) రాఘుపతికి తాకట్టు పెట్టి ఒక్కొక్కరికి రూ.18 లక్షలు పొందారు. భూములను తిరిగి సాగు చేసుకోవడానికి, అప్పు తీర్చడానికి వచ్చినప్పుడు నిందితుడు కొంత మందితో కలిసి అక్కడికి చేరుకొని వారిని ప్రాణహానీకి గురి చేస్తూ, ట్రాక్టర్ తో తొక్కిస్తానని బెదిరించి, భూములను అక్రమంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసాడు. నమోదైన సెక్షన్స్ BNS 2023 సెక్షన్లు: 308(5), 351(2) r/w 3(5) ఎస్సీ/ఎస్టీ చట్టం 2015 సవరణ ప్రకారం: సెక్షన్లు 3(1)(r)(s)(g), 3(2)(va), 3(2)(v) నిందితుడు రాఘుపతిపై ఇప్పటికే మావల పీఎస్ లో రోడీషీటు ఉంది. ఇతను పలు కేసులలో నిందితుడుగా ఉన్నట్లు తెలిపారు. బాధితులకు న్యాయం చేయడం, చట్టం-శాంతి భద్రతను కాపాడడం కోసం పోలీసులు కట్టుబడి ఉన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## మాజీ సర్పంచ్ రుద్ర రామ్ కుటుంబానికి వెలిచాల పరామర్శ..



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్లో మాజీ సర్పంచ్ రుద్ర రాము తండ్రి రుద్ర విశ్వనాథం ఇటీవల మృతి చెందగా, రాముతో పాటు వారి కుటుంబ సభ్యులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. వారింటికి వెళ్లి పరామర్శించారు. విశ్వనాథం చిత్రపటం వద్ద రాజేందర్ రావు నివాళు లర్పించారు. రుద్ర విశ్వనాథం మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. విశ్వనాథం మృతికి రాజేందర్ రావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## బీమాతో కుటుంబానికి భరోసా





ముధోల్,30సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

బీమాతో కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటుందని పీఏసీఎస్ సీఈవో సాయ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీ ఏసీఎస్ కార్యాలయంలో ఇటీవలే మృతి చెందిన కరెండే ప్రతిభ(కిర్గిల్.బి) కనకాపూర్ రుక్మవ్వ (ఆష్ట) గ్రామాలకు చెందిన ఒక్కొక్కరికి రూ.2 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పంట రుణాలలో పీఏసీఎస్ కార్యాలయంలో ఎల్ఐసి బీమా కింద రూ. 803 గతంలో చేసుకోవడం జరిగిందన్నారు. దీంతో కుటుంబీకులకు చెక్కులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. బీమా తప్పనిసరిగా చేసుకున్నట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు బీమాను తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ రీచారాణీ, సీఈవో నాగేశ్వరరావు తోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కుటుంబానికి సమయాన్ని కేటాయించండి వరంగల్ సిపి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30

పోలీస్ అధికారులు ఇకనైనా తమ కుటుంబ సభ్యులతో గడపాలని వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుదీర్ఘ కాలం పని చేసి పదవి విరమణ చేసిన పోలీసు అధికారులను సిపి ఘనంగా సత్కరించి జ్ఞాపకాలను అందజేశారు. పదవి విరమణ పొందిన వారిలో ఎస్ఐలు మనోహర్ రాజు, చంద్రమౌళి, ఆర్ఎస్ఐ నయీామ్, ఏ ఆర్ ఎస్ ఐలో కుమారస్వామి, సుజావుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, సారయ్య ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన BSP బోథ్ ఎమ్మెల్యేకు పోటీ చేసిన అభ్యర్థి మెస్రం జంగుబాపు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎంపీ సోయం బాపురావు రావు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-సెప్టెంబర్ 30:-

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపురావు గారి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఎస్ పి పార్టీ నుండి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేసిన మెస్రం జంగుబాపు ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ఆదిలాబాద్ మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్. ఈ సందర్భంగా మెస్రం జంగుబాపు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే



సాధ్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు పాటుపడుతున్నాని ఆయన అన్నారు. మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ... ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని ఆదిలాబాద్ జిల్లా జెడ్పీ పీఠం కైవసం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



నాయకులు ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,విచర్ విభాగ్ తెలంగాణ కోఆర్డినేటర్ తులా అరుణ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చేర్మెన్ కుమురం కోటేష్, జాలికే పాండురంగ, లింగ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థ ల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**-అధికారుల పాత్ర కీలకం**
**-పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు.**
**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్30

తెలంగాణ పత్రిక1ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ పై ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. , జిల్లాలోని చెక్




పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పిచాలని తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్ - కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్‌కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో




ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి. శాంతియుత, స్వేచ్ఛాత్మక మరియు పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాశ్, ఆర్ టి ఓ శ్రీనివాస్, ఎల్ డి ఎం జయ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధరాత్రి అవతారంలో శ్రీ దుర్గామాత

**-కుంకుమ పూజార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-దేవికి మహాహారతి**

ఆత్మకూర్ సెప్టెంబర్ 30, (తెలంగాణ పత్రిక)

ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి భజన మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు శ్రీ దుర్గామాత దేవి మంగళవారం సిద్ధరాత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లేత గులాబీ చీరతో అమ్మవారిని అలంకరించారు. కాగా భజన మండలి ఆధ్వర్యంలో పురోహితులు శ్రీ ఆరుట్ల మాధవాచార్యుల మంత్రోచ్చారణల తో అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజార్చనలకు భక్తులు విశేషంగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు భజన మండలి



ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందించారు. సాయంత్రం దుర్గామాతకు మహా హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరికిరాల వాసు, మునుకుంట్ల సతీష్, పి. పి. రాజ మల్లారెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి,తనుగుల సందీప్, బూర సాయి కృష్ణ, భారతమ్మ, భజన మండలి సభ్యులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవాలలో హరికథ కాలక్షేపం

సదాశివపేట,సెప్టెంబర్ 30,(తెలంగాణ పత్రిక)

అమ్మవారికి అత్యంత ప్రీతికరమైనటువంటి ఆశ్వియుజ మాస శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురు నగర్ కాలనీలో శ్రీ నవదుర్గ అసోసియేషన్ మరియు కోవురి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నటువంటి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు కోడూరి శరత్ చంద్ర ఆధ్వర్యంలో శ్రీమతి కరాటే కళ్యాణి గారిచే శివపార్వతుల కళ్యాణం మరియు సుబ్రహ్మణ్య వల్లి దేవసేన కళ్యాణ మహత్యానికి సంబంధించినటువంటి హరికథ కాలక్షేపాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హరికథ కార్యక్రమానికి విశేషమైనటువంటి స్పందన లభించింది. బతుకమ్మ పండుగ ఉన్నప్పటికీ మహిళా



మణులు అందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ హరికథ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు మరియు వారితో కరాటే కళ్యాణి బతుకమ్మ కూడా ఆడి ఆటపాటలతో చిందులు వేశారు. ముఖ్యంగా ఈ ఆధునిక యుగంలో కనుమరుగైతున్నటువంటి ఇలాంటి కలలను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసినటువంటి కోడూరి శరత్ చంద్ర గారికి మహిళలందరూ కూడా అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈనాటి హరికథ చెప్పడానికి విచ్చేసినటువంటి శ్రీమతి కరాటే కళ్యాణి కూడా కళాకారులను ప్రోత్సహించడంలో ముందున్నటువంటి కోడూరు శరత్ చంద్ర మరియు నవదుర్గ యూత్ అసోసియేషన్ వారికి అభినందనలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

-ఆరు గ్యారంటీల మోసాన్ని, 420 హామీలను ప్రజలకు వివరించాలి -

-బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు స్థానిక ఎన్నికలే పునాదులు -

-ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా అధైర్యపడకండి

-మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ -

కోదాడ : సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

బిఆర్ఎస్ కోదాడ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఆరు గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఈ కాంగ్రెస్.అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మహిళలను నిరుద్యోగులను సబ్బండ వర్గాలను మోసం చేసింది.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభర్థులను ఎన్నుకోవాలని



అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడభోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాభోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరధం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సర్పంచులు గడుపూడి శ్రీకాంత్, దొంగల లక్ష్మి నారాయణ, పొట్టా విజయ్ కిరణ్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్,మాజీ ఎంపీటీసీ గంటా శ్రీనివాస్,మండల నాయకులు దొంతగాని అప్పారావు,బాలేబోయిన వేలాద్రి,అన్నెం వెంకట్ రెడ్డి,జిల్లా బోసుబాబు, ఉదయ్, కుక్కడపు ఖాజా, కంబాల జగ్గయ్య,గాదె వీరారెడ్డి,కాకుమాను కోటిరెడ్డి,గ్రామశాఖల అధ్యక్షులు గుగులోతు చంద్యా, ముడియాల వెంకట్ రెడ్డి,బాలేబోయిన పాపారావు, మద్దాల అప్పారావు, దాసరి వీరబాబు, షేక్ అబ్దుల్ నభీ, దారావత్ వీరు,బట్టు కోటేశ్వరరావు, పోట్ల సతీష్, బాధవత్ బాబు రావు, మండల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో బిజెపి ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం

-స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులు గెలవడం ఖాయం.

-మండల అధ్యక్షుడు వేముల నవీన్.

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30.

కోటగిరి మండల కేంద్రంలోని స్థానిక ఎన్నికల జెడ్పిటిసి ఎంపీటీసీ రిజర్వేషన్లు ఖరారు కావడంతో కోటగిరి మండలంలోని బిజెపి ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వేముల నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎన్నికల మండల ఇన్చార్జి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు దిశా కమిటీ మెంబర్ కొండ ఆశన్న పాల్గొన్నారు. ఈ సన్నహాక సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... జిల్లా పదాధికారులు మండల పదాధికారులు ప్రధాన కార్యదర్శిలు గ్రామ



బూత్ అధ్యక్షులు స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బిజెపి నాయకులకు ఉద్దేశించి సమావేశంలో దిశ నిర్దేశం చేశారు. వచ్చే మాసంలో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు ఉన్నందున జెడ్పిటిసి ఎంపిటిసి స్థానాలకు పోటీగా చేయుటకు సిద్ధంగా ఉండాలన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఏకతాటిపై ఉండి అధిష్టానం బి ఫాం అందజేసిన అభ్యర్థులకు స్థానిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలో రావడం



ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కొండ ఆశన్న మండల అధ్యక్షుడు వేముల నవీన్ సీనియర్ నాయకులు పుల్లెల మోహన్ రావు దేశాయ్ శ్యామల మామిడి శ్రీనివాస్ రెడ్డి రాజు కొత్తపల్లి సాయికుమార్ గౌడ్ వడ్ల శ్యామ్ ఎల్లుట్ల గజేందర్ నాగరాజ్ విలాస్ రావు విట్టల్ మోహన్ భాస్కర్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ సర్వీసెస్ అధికారి

సదాశివపేట,సెప్టెంబర్ 30,( తెలంగాణ పత్రిక)

ఈరోజు సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట అగ్నిమాపక కేంద్రం నూతన భవనాన్ని తెలంగాణ ఫైర్ సర్వీసెస్, ఎమర్జెన్సీ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విభాగంలోని సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సదాశివపేట అగ్నిమాపక కేంద్రం 1962లో స్థాపించబడింది. గత 63 సంవత్సరాలుగా ఈ కేంద్రం ప్రజలకు సేవలు అందిస్తోంది. కొత్త భవనం నిర్మాణం ఎంఆర్ఎఫ్ లిమిటెడ్ సంస్థ ద్వారా సీఎస్ఆర్ నిధుల కింద చేపట్టబడింది. ఈ భవనం మొత్తం 4,185 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రౌండ్ ౦ వన్ ఫ్లోర్ (Go1) గా నిర్మించబడింది. 2014 నుంచి 2025 వరకు



సదాశివపేట ఫైర్‌స్టేషన్ మొత్తం 552 అగ్ని ప్రమాదాల కాల్స్ మరియు 28 అత్యవసర/రక్షణ కార్యకలాపాలు నిర్వహించింది. ఈ కాలంలో ప్రజా ఆస్తి నష్టం నివారించబడిన మొత్తం విలువ రూ. 80.74 కోట్లు. గత 11 సంవత్సరాల్లో అగ్ని ప్రమాదాల కారణంగా ప్రాణ నష్టం ఏదీ జరగలేదు.



రక్షణ కార్యకలాపాల సమయంలో మొత్తం 5 మంది ప్రాణాలను కాపాడగలిగాం. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ సదాశివపేట ఫైర్‌స్టేషన్ సిబ్బందిని అభినందిస్తూ, ప్రజాసేవలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

# డివైడర్ ని ఢీకొన్న కారు

-ఒకరు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

నేరేడుచర్ల: సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మున్సిపాలిటీ పరిధిలోని ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఈ ఘటనలో మృతుడు నిమ్మ తోట తనుజ్ కుమార్ %నా/శీ% పుల్లయ్య, వయసు: 27 సం.లు, కులము: మాల, వృత్తి ఫోటోగ్రాఫర్ నివాసం ధర్మవరపాడు తండా గ్రామం, జగ్గయ్యపేట మండలం అను అతను గరిడేపల్లి లో ఫోటో ఈవెంట్ గురించి మాట్లాడుట గురించి తేదీ: 29.09.2025 రోజున రాత్రి 11-00 గంటల సమయంలో ఏపీ05 ఎఫ్ ఏ0299 గల కారులో మృతులు మరియు అతని స్నేహితులైన షేక్ నహీం, మాసిబోయిన నరహరి, తోము లోకేష్ లు కలసి గరిడేపల్లి కి వచ్చి అక్కడ ఈవెంట్ గురించి మాట్లాడుకుని, మంచినీళ్ల గురించి



నేరేడుచర్లకు సుమారు తెల్లవారుజామున 3:15 గంటలకు రాగా అప్పుడే షాపు తీస్తున్న ఒక టీ స్టాల్ వద్ద ఆగి లోకేష్ ను కారు నుండి దింపి షాపు తీసిన తరువాత మంచినీళ్లు తీసుకో నేను యూటర్న్ చేసుకొని వస్తానని మృతుడు కారు నడుపుకుంటూ యు టర్న్ గురించి మిర్యాలగూడ వైపు వెళుతూ హెచ్ పి పెట్రోల్ బంకు వద్దకు రాగానే కారుని అతివేయంగా నడపడం వల్ల అదుపుతప్పి కారు డివైడర్ కు టక్కరు ఇచ్చి పల్టీ కొట్టడం జరిగింది. తనుజ్ కుమార్ కి తలకి ఇతర చోట్ల గాయాలు కావటం వలన అక్కడికక్కడే చనిపోగా, కారులో ఉన్న నహీం మరియు నరహరి లకు గాయాలు అయినాయి. వారిని వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .మృతుని అన్న నిమ్మ తోట తరుణ్ గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినైనది. ఏ. రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నేరేడుచర్ల.

# శ్రీ దేవి శరన్నావ రాత్రులలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్. తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్, సెప్టెంబర్ 30,(తెలంగాణ పత్రిక)

నూతనకల్ మండలం యాద్రపహడ్ గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రులలో భాగంగా లయన్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ లింగాల పద్మ రాములు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ పసుల రవి యాదవ్, లయన్స్ యూత్ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు



# దుర్గాదేవి వద్ద హెూమ కార్యక్రమం



ముధోల్,30సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని చించాల గ్రామంలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత వద్ద మంగళవారం హెూమ కార్యక్రమాన్ని నిర్వహించారు.పురోహితులు బసవరాజు ఆధ్వర్యంలో దుర్గ దేవి వద్ద ఐదుగురు జంట దంపతులచే హెూమ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈయేడు పాడిపంటలు బాగా పండి అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని దుర్గాదేవికి మొక్కులను చెల్లించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతిరోజు గ్రామంలో అన్నదాన కార్యక్రమాలతో పాటు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## సద్దుల బతుకమ్మ పండుగను గత 25. సంవత్సరాలుగా చాలా ఘనంగా నిర్వహించుకుంటున్నా ఆచన్ పల్లి మహిళలు



తెలంగాణ పత్రిక బోధ న్. సెప్టెంబర్ 30

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఒకటో వార్డులో గత 25. సంవత్సరాలుగా సద్దుల బతుకమ్మ పండుగను మహిళలందరూ కలిసి ఈ సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా ఎక్స్ ఎంపీటీసీ మరి కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ యొక్క పండగను బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి ఒకటవ వార్డులో ప్రతి సంవత్సరం ఈ యొక్క బతుకమ్మ పండుగను మహిళలందరూ కలిసి మెలిసి ఈ పండుగ నిర్వహించుకోవడం జరుగుతుంది.

# అన్న దానం మహా దానం...

- మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి



మఠంపల్లి, సెప్టెంబర్ 29(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి కనక దుర్గమ్మ నవరాత్రుల్లో భాగంగా స్థానిక ఎస్సీ కాలనీలో మంగళవారం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఉత్సవ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభం చేశారు. ముందుగా అమ్మవారిని దర్శించి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిటీ వారు శాలువాతో మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## ఇమ్మానియల్ అమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏడవల్లి కృష్ణ



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం కిన్నెరసాని లో ఇమ్యానియల్ అమ్మ స్వర్గీయులైనారు ఇట్టి విషయం తెలిసిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఇట్టి కార్యక్రమములో,కట్ట సోమయ్య, రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పైనంపల్లి వాంకుడోత్ తండా ధారావత్ తండాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలోని శివారు వంకుడోట్ తండా, ధారావత్ తండాలలో కాంగ్రెస్ యువ నాయకుల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలికలు యువతులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్, మణుగూరు రాక

- సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- పిలుపునిచ్చిన మణుగూరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో రేపు జరగబోయే సన్మాన కార్యక్రమానికి ఇటీవలే టిపి సిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా గద్దల రమేష్ నియమితులైన సందర్భంగా టీఎం జేఏసీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి గద్దల రమేష్ బుధవారం వస్తున్నారని తెలిపారు వారికి ఘన స్వాగతం పలకడానికి అభిమానులు నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ సెంటర్‌కి మధ్యాహ్నం ఒంటిగంటకు రావాలని టీఎం జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు

## అడిషనల్ డీసీపీని కలిసిన ఊటుకూరి రంజిత్



సెప్టెంబర్ 30 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు ఊటుకూరు రంజిత్ ఖమ్మం జిల్లా అడిషనల్ డీసీపీ రామానుజం ను మర్యాదపూర్వ కలిశారు

## పల్సం అంజమ్మ గారి దశదిన కర్మలో పాల్గొన్న ప్రముఖులు మండల నాయకులు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 29.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతలగూడెం గ్రామంలో ఇటీవల పల్సం అంజమ్మగారు అనారోగ్యం చేత పరమపదించినారు వారి దశదినకర్మ కుటుంబ సభ్యులు కలిసిఈరోజు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ప్రముఖులు మండల నాయకులు బంధువులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కుటుంబ సభ్యులు పల్సం శ్రీరాములు పల్సం యాదగిరి పర్సం అంజమ్మ పల్సం కమలమ్మ పల్సం లింగస్వామి పల్సం విజయ పల్సం వెంకటేశం పలసం అర్చన పల్సం శ్రీను పల్సం మంగమ్మ పల్సం భాను పల్సం స్వాతి పల్సం అనుప్రియ పల్సం మల్లేశం పర్సం శివ పల్సం పద్మ పల్సం పవన్ బొడిగె రాములు బాలగోని సత్యనారాయణ బాలగోని నరసింహ గంధ మల్ల గోపాల్ బొరిగే యాదయ్య డాక్టరు ఉపేందర్ పల్సం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం సొంత ఖర్చులతో ముళ్ళ పొదలను తొలగించిన యువకులు

- పట్టించుకోని జి.పి అధికారుల నిర్లక్ష్యం..

నర్సంపేట సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక



ప్రజాపాలనలో పారిశుధ్య పనులు పడకేసాయి. పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యంతో పండగకు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న ముళ్ళ పొదలను తొలగించేందుకు గ్రామానికి చెందిన యువకులు చందాలేసుకుని చదునుచేసే పరిస్థితి వచ్చింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ, దసరా పండగ సందర్భగా ప్రధాన కూడళ్లు, కాలనీల్లో పరిశుభ్రంగా ఉంచే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేసిన కూడా గ్రామ కార్యదర్శి పట్టింపు లేకుండా తూతూ మంత్రంగా బతుకమ్మ ఆట స్థలంలో మాత్రమే పనులు చేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల గ్రామ పంచాయితీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినా కూడా పారిశుధ్య పనులు చేయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లబెల్లి క్రాస్ రోడ్ నుండి గ్రామం లోపలికి సుమారుగా రోడ్డుకు ఇరువైపులా ముళ్లపదులు పిచ్చి మొక్కలను గ్రామ యువకుల చందాలతో శుభ్రం చేసినట్లు తెలిపారు. వర్షాకాలం మొదలైన నాటునుండి గ్రామంలో విష జరాలు సీజనల్ వ్యాధులు ప్రబలిన కూడా సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యం లోపించిందని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా స్థాయితో ఉన్న తాధికారులు స్పందించి గ్రామ పంచాయతీ తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు కోరారు. వర్షాల వలన శుభ్రం చేయలేకపోయాం. ఇటీవల కురిసిన వర్షాల వలన రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను గ్రామంలో పారిశుధ్యం శుభ్రం చేయలేక పోయాము. ఇకనుండి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతాము అని నేటిధాత్రికి పంచాయతీ కార్యదర్శి వివరణ ఇచ్చారు.

## నవంబర్ 8 చలో హైదరాబాద్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక కరపత్రం ఆవిష్కరణభారీ ఎత్తున ప్రజలు కదిలి రావాలని పిలుపునిచ్చిన

- తెలంగాణ ప్రజా సేన జాతీయ అధ్యక్షుడు శ్రీ బొమ్మ కంటి రమేష్ వర్మ,

ములుగు( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 30,జిల్లా బ్యూరో

ములుగు జిల్లా అంబేద్కర్ సెంటర్లో పలువురు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి సాక్షిగా కరపత్రంలో ఆవిష్కరించడం జరిగినది ఇట్టి కార్యక్రమమునకు ,ఎస్.ఎస్.బి.యం జాతీయ అధ్యక్షుడు మరియు హైకోర్టు న్యాయవాదైన కొంగర అనిల్ కుమార్ మరియు ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు హాజరు అయినారు ఇట్టి



కరపత్ర ఆవిష్కరణలో తెలంగాణ ప్రజా సేన జాతీయ అధ్యక్షుడు బొమ్మ కంటి రమేష్ వర్మ, మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ మనం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలం రాజ్యాధికారంలో లేమని మా వాటా ఎంతో తేల్చుకుందాం రండి అని మన రాజ్యాధికారం కొరకు అందరం ఏకం కావాలని విభజించి పాలనకు చర్మ గీతం పాడాలని తెలియ పరిచినారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లందరి నీ ఏకతాటి తీసుకు రావడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలియపరచడం జరిగింది, కార్యక్రమం లో ప్రజాసేన ములుగు జిల్లా అధ్యక్షులు రొంటాల జనార్ధన్ నాయకుడు కుర్రి దినాకర్ పులి బొమ్మ కంటి సుధాకర్ జపర్ కిరణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు,

## సీతారాంపురంలో బెస్ట్ బతుకమ్మల ఎంపిక

- విజేతలకు బహుమతుల ప్రధానం

దేవరుప్పుల, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మండలంలోని సీతారాంపురం గ్రామంలో బెస్ట్ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతుల ప్రధానం జరిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన హెల్త్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బతుకమ్మ పోటీలు నిర్వహించారు. కులాల వారిగా బతుకమ్మలను పెట్టి మహిళలు ఆటలాడుతుండగా ట్రస్ట్ సభ్యులు కలియ తిరిగి బెస్ట్ బతుకమ్మలను ఎంపిక చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గైనకాలజిస్ట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రీతి దయాల్ బతుకమ్మలను ఎంపిక చేసి,విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి




పుప్పాల సుగుణమ్మ, రెండవ బహుమతి నిమ్మల సుధా, మూడో బహుమతి దుక్కిడి లావణ్య అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి దయాల్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ఒక ప్రతీక అని అన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి గొప్ప చిహ్నం అని,సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత చదువుల మీద దృష్టి పెట్టి లక్ష్యాలని అందుకోని బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. మహిళల్లో మరింత ఉత్సాహాన్ని, సాధికారతను పెంపొందించడానికి బతుకమ్మ పోటీలను నిర్వహించామని హెల్త్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకన్న అన్నారు. తాము కొన్నేళ్లుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బతుకమ్మ పోటీల్లో ఎంపిక కాని వారు ఎవరూ నిరుత్సాహ పడకూడదని,దీన్ని ఒక ఛాలెంజ్ తీసుకొని మరింత ఉత్సాహంగా ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రకృతిని ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ హనుమాజి, ప్రధాన కార్యదర్శి పగిడిపెల్లి సతీశ్, సంయుక్త కార్యదర్శి సభ్యులు శివ కుమార్, సోమేశ్వర్, నాగరాజు, రమేశ్, మల్లేశ్, సమ్మయ్య, మల్లాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ గడ్డ పై మరోసారి గులాబీ జెండా ఎగరబోతుంది

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడాతూ..బీసీ రిజర్వేషన్లను 42% పెంచే ప్రతిపాదనను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముందుకు తెచ్చారని గుర్తు చేశారు.బీసీ రిజర్వేషన్ విషయంలో తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతులకు న్యాయం చేయని కాంగ్రెస్ రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కే లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు.



రైతులు కేసీఆర్ హయాంలో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ వచ్చాక నడిరోడ్డు పై నిలబెట్టారని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హుజురాబాద్‌లోని 107 గ్రామపంచాయతీలు, రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు.హుజురాబాద్ ప్రజలు చైతన్యవంతులు, ఏ పార్టీ హయాంలో అభివృద్ధి జరిగిందో వారికి బాగా తెలుసని అన్నారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు జర్నలిస్టులకు కేటాయించిన నివేశన స్థలాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని, జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ముందస్తు ఎన్నికల సిద్ధం రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థికి తాను పూర్తిస్థాయి అండగా ఉంటానని స్పష్టం చేశారు. ముందస్తు ఎన్నికల కోసం మండలాల వారీగా సమన్వయ సమావేశాలు జరుగనున్నాయని తెలిపారు. అక్టోబర్ 4ఉదయం వీణవంక, సాయంత్రం హుజురాబాద్ అక్టోబర్ 5 ఉదయం ఇల్లంతకుంట,సాయంత్రం జమ్మికుంట,అక్టోబర్ 6 ఉదయం కమలాపూర్ హుజురాబాద్ గడ్డ బిఆర్ఎస్ పటిష్ట కోటగా కొనసాగుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ స్మశాన వాటికకు నిధులు కేటాయించండి

- ఖమ్మం ఎంపీకి ఊటుకూరి రంజిత్ వినతి పత్రం

సెప్టెంబర్ 30 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ కలిసి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ని మా పెద్దగోపతి గ్రామపంచాయతీలో ఎస్సీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ పెట్టించాలని ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గారికి ఊటుకూరి రంజిత్ తెలియజేశారు ఎస్సీ స్మశాన వాటిక సుమారుగా రెండు ఎకరాల స్మశాన వాటికకు కాంపౌండ్ వాళ్ళ లేక కొన్ని సంవత్సరాలుగా పెద్దగోపతి ఎస్సీ కులస్తులను మభ్యపెట్టి మా ఎస్సీ స్మశాన వాటికలోని కూడా అక్రమంగా కొన్ని వేల రూపాయలు మట్టిని తరలించారు కావున మా పెద్దగోపతి గ్రామపంచాయతీ ఎస్సీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ మంజూరు చేయాల్సిందిగా ఊటుకూరి రంజిత్ ఎంపీ



రామ సహాయం రఘురాం రెడ్డిని కోరి పెద్దగోపతి గ్రామపంచాయతీ ఎస్సీల తరపున వినతి పత్రం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి అందజేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేయాల్సిందిగా కోరారు

# సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలుగు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ పండుగలి అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. బతుకమ్మల చివరి రోజు సోమవారం రాత్రి,సద్దుల బతుకమ్మలి సందర్భంగా పాత పాల్వంచలోని,చింతలచెరువు కట్టలి ,నెహ్రూ నగర్ లోని,రాతి చెరువు కట్ట,మీద మహిళలు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న,కొత్వాల, మాట్లాడుతూ



తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే పూల పండుగ,బతుకమ్మ,పండుగ అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆటపాటలతో వేడుకలు జరుపుకోవాలని,కొత్వాల, అన్నారు. మైసమ్మ తల్లి దేవాలయంలో,పాత పాల్వంచ లోని,మైసమ్మ తల్లి దేవాలయంలో వందలాది మంది మహిళలు బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,కాపర్తి వెంకటాచారి,షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,కాపా శ్రీను,అలెక్స్,మైసమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు మసనం శరత్,వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్,రౌతు మల్లేష్,కరుకుల సతీష్,పాశం నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిక్ నగర్‌లో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా దుర్గమ్మ నవరాత్రి రెండవ వార్షికోత్సవ ఉత్సవాలు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా – కొనిజర్ల మండలం, సిద్దిక్ నగర్ గ్రామం సిద్దిక్ నగర్‌లో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గమ్మ నవరాత్రి రెండవ వార్షికోత్సవ ఉత్సవాలు అద్భుతమైన వైభవంతో, అపారమైన భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవాలు గ్రామ ప్రజలకు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక సంప్రదాయంగా మారాయి. ఈసారి రెండవ వార్షికోత్సవం కావడంతో, మరింత విశేషంగా, మరింత జిలుగులు పండిస్తూ, పల్లె అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. బజరంగ్ దళ్ యూత్ – నిర్వాహకుల శ్రమకు నిదర్శనం బజరంగ్ దళ్ యూత్ సభ్యులు పరస్పర సమన్వయంతో, అంకితభావంతో ప్రతి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. విద్యుత్ దీపాల అలంకరణలు, గ్రామ శుభ్రత, పూజా సామగ్రి, భక్తులకు అవసరమైన సౌకర్యాలు అన్నీ శ్రద్ధగా ఏర్పాటు చేశారు. వారి కృషి వల్లే ఈ నవరాత్రి వేడుకలు ఇంత వైభవంగా, విజయవంతంగా కొనసాగుతున్నాయి. అమ్మవారి ఆధ్యాత్మిక మహోత్సవం ఆ అమ్మవారి అలంకరణలు – ప్రతి రోజు అమ్మవారిని విభిన్న అవతారాల్లో అలంకరించి భక్తులకు దర్శనార్థం ఉంచుతున్నారు. పూలతో,





రంగవల్లులతో, దీపాలతో గ్రామమంతా ముస్తాబై, ఆలయం వెలుగుల సముద్రంలా ప్రకాశిస్తోంది. భక్తి కార్యక్రమాలు – ప్రతిరోజూ సాయంత్రం మంగళహారతులు,వేదపారాయణాలు, శ్లోకపఠనాలు, భజనలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తుతున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు – యువత ఆధ్వర్యంలో సాంప్రదాయ నృత్యాలు, భజనలు, బతుకమ్మ పాటలు సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. బతుకమ్మ వేడుకల సందడి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు మరింత శోభాయమానంగా మారాయి. సాయంత్రం వేళల్లో బతుకమ్మ ఆటలు, పాటలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. చిన్నారులు ఆటపాటలతో ఆనందాన్ని పంచుకుంటుంటే, మహిళలు సాంప్రదాయ బతుకమ్మ పాటలతో వాతావరణాన్ని ఆహ్లాదభరితంగా తీర్చిదిద్దుతున్నారు. గ్రామంలోని ప్రతి వీధి పూల సుగంధంతో, భక్తి గీతాలతో ముంచెత్తుతోంది. భక్తి – ఐక్యతకు ప్రతీక నవరాత్రులు కేవలం పూజలకే పరిమితం కాకుండా సమాజంలోని అందరినీ ఒకే వేదికపై కలిపే శక్తిగా నిలుస్తాయి. సిద్దిక్ నగర్‌లో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రెండవ వార్షికోత్సవ ఉత్సవాలు పెద్దలు, చిన్నలు, మహిళలు, యువత అందరినీ కలిపి భక్తి – ఐక్యత – సాంస్కృతిక వారసత్వంకి ప్రతీకగా నిలుస్తున్నాయి. ముగింపులో సిద్దిక్ నగర్‌లో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ నవరాత్రి వేడుకలు గ్రామానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఆధ్యాత్మిక శక్తిని, ఐక్యతను, ఆనందాన్ని అందిస్తున్నాయి. భక్తి, భక్తుల కృషి, యువత ఉత్సాహం ఈ వేడుకలకు అందం జోడిస్తున్నాయి.

## స్థానిక ఎన్నికలను విజయవంతం చేయుటలో రాజకీయ పార్టీలు సహకారం అందించాలి

**– జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

రంగారెడ్డి అక్టోబర్ 30 (తెలంగాణ పత్రిక ):-

స్థానిక ఎన్నికలను విజయవంతం చేయుటలో రాజకీయ పార్టీలు సహకారం అందించాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.మంగళవారం స్థానిక ఎన్నికల నిర్వహణపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలను రెండు విడుతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్,ఫ్లెక్సీలు,హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో,బస్ స్టాండ్,రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్



ప్లేస్‌లలో 48 గంటల వ్యవధిలో,అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు.అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఫేజ్ –1 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని,అక్టోబర్ 23 న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు.ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఫేజ్ –2 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని,అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు.నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు.సర్పంచ్ ఫేజ్ –1ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 31న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు.సర్పంచ్ ఫేజ్ ఫేజ్ –2 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని,నవంబర్ 4న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు.ఎన్నికలలో తమ సహకారం అందించి ఈ స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించి స్థానిక ఎన్నికలు విజయవంతం చేయాలని కోరారు.ఈ యొక్క సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి,డీపీఓ సురేష్ మోహన్,కాంగ్రెస్ నుండి ఆవుల యాదయ్య,నవీన్ కుమార్,జంగారెడ్డి,బిఆర్ఎస్ నుండి సత్తు వెంకటరమణ రెడ్డి,మిట్టా జగదీశ్వర్,బిజెపి నుండి శ్రీరాములు యాదవ్,దేవేందర్ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో చల్ల నారాయణరెడ్డి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– సెప్టెంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, ఏజెన్సీ ప్రాంతం ఉమ్మడి వరంగల్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం సాదిరెడ్డిపల్లికి చెందిన "వ్యవసాయ రైతు " గ్రామీణ ఆదర్శ వైద్యులు, చల్ల నారాయణరెడ్డి ఉమ్మడి కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ కరుడు కట్టిన కార్యకర్తగా, పార్టీ నాయకునిగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారు. విప్లవ పార్టీలు ఇతర ప్రాంతీయ పార్టీలు ఎన్ని ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని పార్టీ నాయకునిగా ఎన్నికలలో పాల్గొని, సహకార సంఘం డైరెక్టర్ గా, చైర్మన్ గా గత ఉమ్మడి కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా రెండు సార్లు పోటీ చేశారు. అప్పటి ఉన్న పరిస్థితులను దీటుగా ఎదుర్కొన్నారు. స్వల్ప మెజార్టీతో రెండుసార్లు ఓడిపోయారు. పార్టీ కోసం ఆర్థికంగా చాలానష్ట పోయారు. కార్యకర్తలను అంటి పెట్టుకొని 1982 నుండి 2025 వరకు, ఇప్పటికీ క్రమశిక్షణ కలిగిన ఒక కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. మంత్రి సీతక్క కు నమ్మిన బంటు, పార్టీ అధిష్టాన మేరకు తూచా తప్పకుండా అందరి ఆలోచన మేరకు, ప్రతి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయుట లో అజరామారం. ఇన్నాళ్లకు వచ్చిన ఈ సువర్ణ అవకాశం మంత్రి సీతక్క ఆశీస్సులతో, గంగారం కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర



రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి బరిలో దిగబోతున్నాని తెలిపారు.

## ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి





వాంకిడి ,సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో అశోక్ విజయదశమి, 69వ ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పలువురు బౌద్ధ సంఘాల నాయకులు పిలుపునిచ్చాయి. ఖమాన, బంబార, తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. నాగపూర్ దీక్ష భూమి బౌద్ధులకు పవిత్రమైన ప్రదేశమని, ప్రతి దళితుడు అక్కడికి వెళ్లాలని నాయకులు పేర్కొన్నారు. గ్రామాలలో పంచశీల జెండాలు ఎగరవేసి, బౌద్ధ ధర్మాన్ని ప్రజల్లో చైతన్యం చేయాలన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న ఆరు లక్షల మందికి బౌద్ధ దీక్ష ఇచ్చిన దినాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. రిజర్వేషన్ ఫలాలను అనుభవించేవారు ఆయన ఆశయాల ను కాపాడేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే,సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఆశన్ యశ్వంత్ మహారాజ్ , ఆర్ పి ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలన కోసం బైకు యాత్ర



కామారెడ్డి , సెప్టెంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మత్తు పదార్థాలైన డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం తనవంతు ప్రయత్నంగా రాష్ట్ర వ్యాప్తంగా బైకు యాత్ర చేస్తున్నాడు ఓ ఉపాధ్యాయుడు. సూర్యాపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త జనచైతన్య బైక్ యాత్ర మంగళవారం మధ్యాహ్నం కామారెడ్డి పట్టణానికి చేరుకుంది. బైక్ యాత్రకు స్థానిక ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబీర్ శ్యామ్ రావు స్వాగతం పలికి ఉపాధ్యాయుడు ప్రభాకర్ ను సన్మానించారు. ఏఎస్పీ చైతన్య రెడ్డిని కలవడానికి ప్రయత్నించగా.. ఆమె అందుబాటులో లేరు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. తన స్నేహితుడు విపరీతమైన ధూమపానానికి అలవాటు పడి మృతి చెందాడని, దానికి తాను కలత చెందానన్నారు. అతనికి జరిగినట్టుగా మరొకరికి జరగకూడదని జనచైతన్య బైక్ యాత్ర ప్రారంభించినట్టు తెలిపారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ తన యాత్రకు జెండా ఊపి ప్రారంభించారని, ఇప్పటివరకు వివిధ జిల్లాలో 1800 కిలోమీటర్ల యాత్ర పూర్తి చేసినట్టు తెలిపారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతో తన యాత్ర పూర్తవుతుం దన్నారు. గతంలో మహా నగరాలకు మాత్రమే పరిమితమైన డ్రంగ్స్, గంజాయి పచ్చని పల్లెలకు వ్యాపించి ప్రశాంతత లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత వీటికి అలవాటు పడి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుని తల్లిదండ్రులకు తీరని శోకం మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీసులకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విజయరమణారావు





పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

దేవినవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా మంగళవారం రోజున ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి ఓదెల గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకున్న వ్యక్తి మృతి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, ఏపూరు గ్రామ శివారు టేకుల తండ గ్రామానికి చెందిన, లకావత్ కోట్యా, తండ్రి దేవుల, వయసు 40 సంవత్సరాలు అను వ్యక్తి తన ఇంట్లో, సోమవారం రోజు రాత్రి ఉరివేసుకొని మృతి చెందాడు. ఇట్టి మృతి పై మృతుడి తల్లి లకావత్ చాంది, బర్త దేవుల ,65 సంవత్సరాలు అను ఆమె ఫిర్యాదు మేరకు, ఇట్టి మృతిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు సబ్ ఇన్ - స్పెక్టర్ బి గిరిధర్ రెడ్డి తెలిపారు.

## కార్మిక హక్కుల కోసం ఐఎన్టీయూసీ పోరాటం

- సంగారెడ్డి జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీగా మహేష్ ముదిరాజ్ నియామకం



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

కార్మికుల హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతున్న ఐఎన్టీయూసీ మరో విజయాన్ని సాధించింది. పటాన్‌చేరు ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో కాంట్రాక్ట్ హమాలి కార్మికులకు బోనస్ అందేలా చేసిన ఘనత ఐఎన్టీయూసీ దేనని జిల్లా అధ్యక్షులు కోల్కురి నర్సింహారెడ్డి తెలిపారు. గత 15 ఏళ్లుగా అఖిలభారత అధ్యక్షుడు డా. జి. సంజీవరెడ్డి మార్గదర్శకత్వంలో, పటాన్‌చేరు యూనిట్‌లో కాంట్రాక్ట్ హమాలి కార్మిక సంఘం ఏర్పాటు చేసి, చట్టబద్ధమైన హక్కులు సాధించేలా ఐఎన్టీయూసీ కృషి చేస్తోందని అన్నారు. ప్రస్తుతం సుమారు 700 మంది కాంట్రాక్ట్ హమాలి కార్మికులు పనిచేస్తున్నారని, వారిలో స్కిల్డ్ కార్మికులు రూ.17,000, సెమీ స్కిల్డ్ వారికి రూ.13,900, అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.11,800 వేతనం అందుతున్నదని వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ ఆర్గనైజ్ సెక్రటరీగా మహేష్ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ నాయకులు బి. సురేష్, భోజరాజు, సతీష్ (తోషిబా ఐఎన్టీయూసీ), ఎల్లయ్య, సంజు రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండల జడ్పీటిసి అభ్యర్థిగా, మెట్టెల సైదుబాబు

- తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, జైలు జీవితం గడిపిన నాయకుడు
- బీసీ నాయకుడుగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆదరించండి

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల కేంద్రంలోని, సింగభూపాలెం గ్రామపంచాయతీ కి చెందిన, మన బీసీ నాయకుడు, అన్నగారిన వర్గాల ఆశాజ్యోతి, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలకే పని చేసిన వ్యక్తి, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజర్వేషన్‌లో భాగంగా, సుజాతనగర్ మండలం బిసి, రిజర్వేషన్ కావడంతో, ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన, మెట్టెల సైదుబాబును, సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజలందరూ, నన్ను ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని,



వేడుకొనుచున్నాను, నేను 1997 ఇంటర్మీడియట్ చదివే వయసు నుండి పి డి ఎస్ యు విద్యార్థి ఉద్యమంలో జిల్లా స్థాయిలో పనిచేసిన తర్వాత 2004 నుండి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పనిచేసి వరంగల్ సెంటర్ జైల్ నందు ఆరు నెలల పాటు బెల్ లేకుండా జైలు జీవితం గడిపి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బీసీ ఉద్యమంలో ఆర్ కృష్ణయ్య తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ బీసీల సంక్షేమం కోసం అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కలుపుకొని అనేక ఉద్యమాలు చేస్తూ ఇప్పటివరకు జాతీయ బీసీ సంక్షేమంలో పనిచేస్తున్నటువంటి సైదు బాబును ఆర్ కృష్ణయ్య సుజాతనగర్ జడ్పిటిసి బరిలో ఉండాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ,బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు మల్లెల రామనాథం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమెళ్ళ శంకర్ ,విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణ తదితరులు తెలియజేశారు.

# గిరిజన తండాలు గిరిజనులకే చెందాలి

- రఘునాథపాలెం మండలం లంబాడలకు సర్పంచ్, ఎంపీటీసీ వార్డుల వారీగా తీవ్రఅన్యాయం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సెప్టెంబర్ 30 రఘునాథపాలెం మండలం లోని గిరిజన తండాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజన తండాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల భాగంగా రిజర్వేషన్ స్థానాల్లో గిరిజన తండాలు బీసీ రిజర్వేషన్లు కావడంతో గిరిజన తండాలో సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో తీవ్ర నష్టం జరుగుతుందని గిరిజన తండా వాసులు రఘునాథ పాలెం మండలంలోని గిరిజన తండాలు బద్యతండా, చెరువుకొమ్ము తండా, పుటాని తండా, సూర్య తండా, రాములు తండా, ఎన్.వి. బంజార, పరికలబోడు తండా, మంగ్య తండా గిరిజనులు బిసి రిజర్వేషన్ కావడంతో తండా వాసులు సర్పంచ్, ఎంపీటీసీలు ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో తండావాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన



తండాలు సర్పంచ్ ఎంపీటీసీలు గిరిజనులకే చెందాలని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజన తండాలు సర్పంచ్ ఎంపీటీసీలు గిరిజనులకే చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని రఘునాధపాలెం మండలం గిరిజన తండా గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుమండలం లోని గిరిజన తండాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజన తండాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల భాగంగా రిజర్వేషన్ స్థానాల్లో గిరిజన తండాలు బీసీ రిజర్వేషన్లు కావడంతో గిరిజన తండాలో సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో తీవ్ర నష్టం జరుగుతుందని గిరిజన తండా వాసులు రఘునాథపాలెం మండలం లోని గిరిజన తండాలు బద్యతండా, చెరువుకొమ్ము తండా, పుటాని తండా, సూర్య తండా, రాములు తండా, ఎన్.వి. బంజార, పరికలబోడు తండా, మంగ్య తండా గిరిజనులు బిసి రిజర్వేషన్ కావడంతో తండా వాసులు సర్పంచ్, ఎంపీటీసీలు ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో తండావాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాలు సర్పంచ్ ఎంపీటీసీలు గిరిజనులకే చెందాలని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజన తండాలు సర్పంచ్ ఎంపీటీసీలు గిరిజనులకే చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని రఘునాధపాలెం మండలం గిరిజన తండా గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జూపెడలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలంలోని జూపేడ గ్రామంలో తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు రంగు రంగుల పూలతో సద్దుల బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామ చౌరస్తాలో చేరి జాజిరీతో పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలతో వేడుకలను కట్టిపడేశారు. రాష్ట్ర సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగలో చిన్నా - పెద్దా తేడా లేకుండా మహిళలు,బాలికలు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి హాజరై బతుకమ్మను పేర్చిన మహిళలను అభినందించారు.



బతుకమ్మ పూల వనమాలల అందాన్ని కీర్తిస్తూ, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని గుర్తు చేస్తూ ప్రసంగించారు. గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ప్రాశస్త్యంగా మార్చారు.సద్దుల బతుకమ్మ సందర్భం లో మహిళలు ఇంటి వద్ద ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసి పరస్పరం పంచు కోవడం, పూలను సమర్పించి ఆరోగ్య సుఖ సమృద్ధుల కోసం ప్రార్థనలు చేయడం



కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగ ముగింపు సందర్భంగా బతుకమ్మలను సమీప చెరువులో నిమజ్జనం చేసి సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమం విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో వనవాసం జ్యోతి తిప్పారెడ్డి స్వాతి ఇందుర్తి వెంకటలక్ష్మి బుల్లి కొండ రేణుక సునీత ఝాన్సీ మంగతాయమ్మ మాధవి చంద్రకళ ఇద బోయిన ఆదిమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు

## ముప్పనపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు

కన్నాయిగూడెం( తెలంగాణ పత్రిక)సెప్టెంబర్ 30,జిల్లా బ్యూరో,

ములుగు జిల్లా, కన్నాయిగూడెం, మండలంలో మంత్రివర్యులు సీతక్క, ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు యువనేత సూర్య, సహకారంతో కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పిలుపు మేరకు కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన కన్నాయి గూడెం మండల కాంగ్రేస్ నాయకులు. ఈ టోర్నమెంట్‌కు దాతలుగా క్రీడాకారులకు డ్రెస్ కోడ్‌తో పాటు వాలీబాల్ కిట్టును అధించించిన.చిదరీ మౌనిక-సుమన్ మాజీ సర్పంచ్ క్రీడాకారులకు డ్రస్కోడ్ పంపిణీ చేసారు, జాడి రాంబాబు కన్నాయి గూడెం మండల కాంగ్రేస్ ఇంచార్జి, డ్రస్ కోడ్ పంపిణీ చేసారు. అబ్బు సతీష్ ముప్పనపల్లి సహాయానిది



వ్యవస్థాపకుడు వాలీబాల్ మరియు నెట్స్ క్రీడాకారులకి పంపిణీ చేసి ఈ దసరా పండగ సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ని అందరూ సరదాగా ఆడుతూ పడుతూ ఎవరు కూడా ఎటువంటి గొడవలు పెట్టుకోకుండా గెలుపు ఓటములు సహజం పూర్తిగా కమిటీ మరియు రిఫరి ల మాట ఫైనల్ చేసుకొని అందరు ఉల్లాసంగా ఉత్సహంగా ఆడుతూ ఈ యొక్క టోర్నమెంట్ ని సంతోషంగా విజయవంతం చేసుకోగలరని మనివి ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి మంత్రివర్యులు



సీతక్క డీసీసీ అధ్యక్షుడు అశోక్ యువనేత సూర్య మండల అధ్యక్షుడు ఎండీ, అప్సర్, ముఖ్య అతిథులు గా రాబోతున్నారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుట్ల వెంకటయ్య, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కటకం మల్లయ్య, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షుడు బోట నాగేష్, జె ఏ సి అధ్యక్షుడు ముదురుకొల్ల బిక్షపతి, చింతకుట్ల సుమన్, దాసరి లక్ష్మి నారాయణ రఘుపతి, తదితరులు పాల్గొన్నారు,

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# దుర్గామాత నిమజ్జనం కోసం క్రేన్లు ఏర్పాటు చేయండి

**– పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30:**



దుర్గామాత నిమజ్జనం సందర్భంగా క్రేన్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చారు.కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్ల పరిధిలోని సుమారుగా 300 దుర్గామాత విగ్రహాలను మండ పాలు ఏర్పాటు చేయడం జరిగింది.నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం జరుగుతుంది ఇంతటి విశిష్టత కలిగిన దుర్గమాత విగ్రహాలను నిమజ్జనం చేయడా నికి చింతకుంట, కొత్తపెల్లి ప్రాంతాలలో క్రేన్లు ఏర్పాటు చేయకపోవడం ఇబ్బందులు తలెత్తుతు న్నాయని, దుర్గామాత విగ్రహాల ను అక్టోబర్ 2,3,4, తేదీలలో మూడు రోజులు పలు ప్రాంతాలకు సంబంధించిన దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కొత్తపెల్లి చింతకుంట ప్రాంతాలలో దుర్గామాత నిమజ్జనం కోసం క్రేన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని పీసీసీ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నేత వైద్యులు అంజన్ కుమార్ నేతృత్వంలో పలువురు యూత్ కాంగ్రెస్ నేతలతో కలిసి కమిషనర్‌కి అందజేసిన వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ భవాని మాత భక్తుల కోరిక మేరకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని నిమజ్జన ప్రాంతాలలో క్రేన్ ఏర్పాటు చేస్తామని తెలిపినట్టుగా అంజన్ కుమార్ అన్నారు. అంజన్ కుమార్‌తో కాంగ్రెస్ నేతలు ఎండి ఇమ్రాన్, వీర దేవేందర్ పటేల్, అరుణ్ కుమార్ రేగొండ సందీప్ సిరిపురం మనోజ్ రమేష్ శ్రీనివాస్ హరీష్ ఇమ్రాన్ ఘని మరియు భవాని భక్తులు శంకర్ శివనాద్ శ్రావణ్ రాకేష్ సాయి అఖిల్ హరి తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలకు టీడీపీ సిద్ధం వట్టం నారాయణ దొర టిడీపి నాయకులు

**మణుగూరు సెప్టెంబర్ 30, తెలంగాణ పత్రిక.**



మణుగూరు మండల పరిధిలోనీ గుట్టమల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం తెలుగు దేశం పినపాక నియోజకవర్గ హడాక్ కమిటీ సభ్యులు వట్టం నారాయణ దొర అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం జరిగిందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ఏకైక పార్టీ టీడీపీ అని, ప్రపంచవ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం పార్టీ స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు అని అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు. ఆ తరువాత అని ప్రతి ఒక్కరు ఇప్పటికీ గుర్తిస్తున్నారని, ఇప్పటికే మండల వ్యాప్తంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి ప్రజలలోకి వెళ్లడం జరిగిందనీ అన్నారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు టిడిపి పోటీ చేస్తుందని అలాగే పంచాయతీ మరియు వార్డ్ స్థానాలకు కూడా టిడిపి అభ్యర్థులు పోటీలో ఉంటారని అన్నారు.అదేవిధంగా కలిసి వచ్చే పార్టీలతో పొత్తులు ఉంటాయని అయిన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చల భారతి, టౌన్ అధ్యక్షులు యాలమటి పూర్ణచంద్రరావు, మాజీ మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు మల్లిడి లోకేష్, యార్లగడ్డ రాజా,మద్దెల భద్రయ్య, అంచె వెంకట్రావు, పట్టణ ఉపాధ్యక్షులు పాల్వయి సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ల ఆంజనేయులు, కోశాధికారి ముసునూరి చందర్రావు, నాయకులు మొమ్మినేని సత్య నారాయణ, చింతపల్లి శ్రీరాములు, గడదాసు రాము, గుండా రామచంద్రరావు, ఎగ్గేడి మల్లయ్య, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బచ్చల సుమేష్, పోషం రాము, దరపునేని హరి, ముక్కెర రాజేశ్వరరావు, పొగాకు వెంకటేశ్వర్లు, పొద్దూరి హరి, వెల్డింగ్ శ్రీను, మహిళా నేతలు కామూర్నిష బేగం, మడి శాంత, శ్రీరాముల రామ, భూక్యా విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ ప్రతి నిధులతో కలెక్టర్ సమావేశం

**– హాజరైన డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్..**

**– ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటిస్తాం: సిరాజ్ హుస్సేన్**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30:**






స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజు హుస్సేన్ హాజర య్యారు. ఎలక్షన్ కమిషన్ విధించిన నిబంధనలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా పాటిస్తామని రూల్స్ ఎట్టి పరిస్థితుల్లో బ్రేక్ చేయబోమని సిరాజు హుస్సేన్ సమావేశంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థులు ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించేలా కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు లోబడే ప్రచారము ఇతర కార్యక్రమాలు నిర్వహించేలా ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు) ఎన్నికలు నిర్వహించను న్నామని తెలిపారు. మొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయన్నారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్ వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైల్వే కాలనీలో బతుకమ్మ వేడుకలు జయప్రదం చేసినటువంటి ఆడపడుచులకు కృతజ్ఞతలు

**– కాంగ్రెస్ పార్టీ డివిజన్ మైనార్టీ నేత ఎస్ కే జాన్ పాషా.**

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



ఖమ్మం మహానగరంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్డు నెంబర్ మూడు నాలుగు ప్రధాన సెంటర్లో బతుకమ్మ వేడుకలను జయప్రదం చేసినటువంటి ఆడపడుచులందరికీ, ప్రముఖ కమిటీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ మైనార్టీ నేత ఎస్ కే జాన్ పాషా మంగళవారం కృతజ్ఞతలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడల గ్రామ గ్రామాన పట్టణాలు అనేక ప్రాంతాల్లో ఎంతో వైభవంగా బతకమ్మ మహోత్సవ వేడుకలు జరిగాయని చెప్పారు. అందులో భాగంగా ఖమ్మం పట్టణంలోని రైల్వే కాలనీలో 9 రోజులు పాటు ఎంతో వైభవంగా ఆడపడుచులు మహిళా మణులు పెద్ద ఎత్తున చిన్నలు పెద్దలువృద్ధులు తారతమ్యం లేకుండా కులాలు, మతాలు రాజకీయాలక తీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఉత్సవాలను జరుపుకున్నారని చెప్పారు. ఈ వేడుకల సందర్భంగా మూడు రోజులపాటు ప్రత్యేకమైనటువంటి బతకమును అలంకరించినటు వంటి మహిళలను జడ్జిలు ద్వారా గుర్తించి వారికి ప్రత్యేకమైనటువంటి బహుమతులను అందించడం జరిగిందని చెప్పారు. మూడు రోజులు పాటు ప్రత్యేకమైన బతుకమ్మను ముస్తాబు చేసిన వారిని గుర్తించి, వారితోపాటు ప్రత్యేకంగా డాన్స్ నృత్యాలు చేసి ఆటపాటలు ద్వారా తన ప్రతిభను కనబరిచి నటువంటి మహిళలకు ప్రత్యేకమైనటువంటి బహు మతులు అందించే వారు కళ్ళలో ఆనందాన్ని చూసామని చెప్పారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయటానికి రైల్వే కాలనీలోనే ప్రధానమైనటువంటి ప్రముఖ కమిటీ సభ్యులకు బృందం కాలనీలోని ఇతర పెద్దలు మహిళా మణులు అన్ని వర్గాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున మద్దతు తెలిపే ఈ ప్రాంతంలోనే బతకమ్మ సంబరాలను ఘనంగా జరపటానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి జాన్ పాషా కృతజ్ఞతలు చెప్పారు. ముగింపు ఉత్సవాల్లో భాగంగా రాత్రి సమయంలో నిమజ్జనం సందర్భంగా ప్రత్యేకమై నటువంటి ట్రాక్టర్ల ద్వారా బతుకమ్మలను తరలించి మహిళా మణులు సంబరాలతో ఆటపాటలతో కేరింతలతో బతుకమ్మ తల్లిని నిమజ్జనం చేసి వేడుకలను ఘనంగా ముగించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా సహకరిం చినటువంటి అన్ని వర్గాల ప్రజలకు కాలనీవాసులకు అన్ని విధాల సపోర్ట్ చేసినటువంటి ప్రతి ఒక్కరు కూడా పేరుపేరునా జాన్ పాషా తన అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30:**



కరీంనగర్ వాస్తవ్యురాలు అనంతోజు పద్మ శ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ జానపదుల హృదయ స్పందనను పాటల రూపంలో రచించి 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని వెలువ రించిన కవియిత్రి అనంతోజు పద్మశ్రీ అభినందనీ యురాలన్నారు. తెలంగాణ ప్రాంతీయ సంస్కృతిని పద్మశ్రీ అద్భుతంగా అక్షరబద్ధం చేశారని, తెలంగాణ సంప్రదాయాలకు పట్టం కట్టే ఇటువంటి మరిన్ని రచనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి కుటుంబ సభ్యులు జూపాక మల్లేశం, శాలిని, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ మండలం హెడ్ కోటర్ లో ప్రెస్ క్లబ్ ఎన్నిక



**ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30:**

అధ్యక్షుడిగా ధీరావత్ సందీప్ నాయక్ ఏన్కూరులో మంగళవారం ఏన్కూరు ప్రెస్ క్లబ్ ఎన్నిక నిర్వహించారు. దీనిలో భాగంగా ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా ధీరావత్ సందీప్ కుమార్ నాయక్, గౌరవ సలహా దారులు గా జజ్జురి కృష్ణమాచారి, బాలబత్తుల శివకుమార్, కంభంపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా గుగులోత్ భావుసింగ్ , మైనపు గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శిగా బానోతు గోపికృష్ణ, ఎలుగోటి అశోక్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా బానోతు రమేష్, కోశాధికారులుగా భూక్యా వినోద్, ఇస్లావత్ నరసింహారావు, ప్రచార కార్యదర్శిగా ముదిగొండ ఠాగూర్, ప్రెస్ క్లబ్ ఇన్చార్జి గా ఎస్కే పాషా సభ్యులు మోడేపల్లి గోపికృష్ణ చారి, చంద్రశేఖర్ , రాము ని నియమించారు.

## ఎంపీడీవోగా ఎంపికైన నరేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30:**

టీజీపీఎస్ గ్రూపు -1 ద్వారా ఎంపీడీవోగా ఎంపికై సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం పొందిన రామగుడు మండలం రుద్రారం గ్రామా నికి చెందిన నాగం నరేష్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అభినందించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసేందుకు విచ్చేసిన నరేష్‌కు ఆయన శాలువా కప్పి సన్మానించారు. ప్రస్తుతం పోలీసుశాఖలో ఆర్ఎస్ఐగా నిజామాబాద్ జిల్లాలో పని చేస్తున్న నరేష్ గ్రూపు-1 పరీక్ష రాసి ఎంపీడీవోగా ఎంపికయ్యారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నరేష్ తోపాటు ఆయన తండ్రి లక్ష్మిరాజం, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్, డీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు గంగిపల్లి శంకర్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## పశుసంవర్ధక శాఖలో బతుకమ్మ సంబరా





**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో నేడు ఏడవ రోజు బతుకమ్మ సంబరాల ను ఘనంగా నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు, సిబ్బంది అందరూ కలిసి బతుకమ్మ పూజలు, ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. బి. పురంధర్, పశు వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎం. రమేష్ బాబు, జిల్లా అధ్యక్షులు డా. ఎ. హరీష్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అదేవిధంగా ఆఫీసర్లు డా. శ్రీరమణి, డా. అరుణ, పశువైద్యులు డా. రాకేష్, డా. రఘుపతి, డా. రాజు, డా. స్వాతిలత, డా. సమీరా, జిఒఎం స్వర్ణలత, పేరా సిబ్బంది, నాలుగవ తరగతి ఉద్యోగులు, మినిస్ట్రీయల్ సిబ్బంది తదితరులు బతుకమ్మ పూజలో పాల్గొని ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. సాంప్రదాయ వేషధారణలో మహిళలు పాడిన బతుకమ్మ పాటలు, ఆడిన ఆటలు అందరినీ అలరించాయి. ఉద్యోగులు ఐకమత్యం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా ఈ వేడుకలు నిర్వహించుకోవడం విశేషం.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ డీసీపీ



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

అడిషనల్ డీసీపీ (అడ్మిన్)గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.రామానుజం సోమవారం రాత్రి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని గట్టయ్య సెంటర్ లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు.

## కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో సుంకర బోయిన మొగిలి యాదవ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం/ సెప్టెంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ ఏజెన్సీ ప్రాంతం ఉమ్మడి వరంగల్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం ఎంచగూడా గ్రామానికి చెందిన, వ్యవసాయ రైతు సుంకర బోయిన మొగిలి, కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గా, పార్టీ నాయకునిగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారు. క్రమశిక్షణ పార్టీ కార్యకర్తగా మంత్రి అనసూయ సీతక్కకు నమ్మిన బంటు, పార్టీ అధిష్టాన మేరకు ఏ పని అప్పజెప్పిన తూచా తప్పకుండా, అందరి ఆలోచన మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటలో సిద్ధహస్తుడు. ఇన్నాళ్లకు వచ్చిన ఈ సువర్ణ అవకాశం మేరకు మంత్రి అనసూయ సీతక్క ఆశీస్సులతో, కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా సుంకర బోయిన మొగిలి ని బరిలో దింపబోతున్నట్లు, మేధావులు, విద్యావేత్తలు రాజకీయ విశ్లేషకులు, కొత్తగూడెం మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బిబిపేటలో ఘనంగా గాయత్రి మహా యజ్ఞం



కామారెడ్డి, సెప్టెంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలోని వాసవి క్లబ్ ఆవరణలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు శ్రీ నగరేశ్వర దేవాలయంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో" గాయత్రి మహా యజ్ఞం" దిగ్విజయంగా పండితులు శ్రీ చిద్గుణ శర్మ మరియు శ్రీ మనోజ్ పాండే ఆధ్వర్యం లో ఆర్యవైశ్య సంఘం సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఎంపీడీఓగా ఎం.చండీరాణి



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి :( యాదాద్రి)

గుండాల మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి గా యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న ఎం.చండీ రాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు గుండాల ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న డి. దేవేందరావు బదిలీ పై అడ్డగూడూరు మండలానికి వెళ్లారు.

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**– రెండవ సాధారణ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్**





కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కలెక్టరేట్ ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి మరియు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా మరియు గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి.గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4,8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాల యాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటుకు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవ డానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తా రని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించా లన్నారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓలు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం పి ఓలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి



కొడకండ్ల సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సిందే రామోజీ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో మంగళవారం ఎంపీటీసీ క్లస్టర్ ఇన్చార్జిలతో, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో జిల్లా స్థాయి, మండలస్థాయి, గ్రామస్థాయి నాయకులు స్థానిక కార్యకర్తలతో సమన్వయంతో కలిసి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. యూరియా కొరతతో రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ పార్టీ విఫలమైందని గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీటీసీ,జడ్పీటీసీల వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ మే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.భారత రాష్ట్రసమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జీసీసీ మాజీ ఛైర్మన్ ధరావత్ అభిమాన్ గాంధీ నాయిక్, మాజీ మార్కెట్ చెర్మన్ పేరం రాము, దర్థీకొండ వెంకటేశ్వర్ రావు, ఎఫ్ఎస్సీఎస్ వైస్ చెర్మన్ మేటి సోమరాములు, నాయకులు చెంచు రాజిరెడ్డి, మసరం వెంకట నారాయణ, కాటూరి కృష్ణమూర్తి, కుందూరు అమరేందర్ రెడ్డి, డి భాస్కర్ రెడ్డి, డి రమేష్, కోటగిరి కుమార్, దేశగాని సతీష్, మాగ్యా, ఎం వీరస్వామి, బిక్షపతి, మహేష్ నాయిక్, వి సైదులు, వెంకన్న, నరేష్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బరిలో ఎన్‌సిపి పార్టీ




సత్తుపల్లి, సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)

స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను ఎన్‌సిపి పార్టీ తరఫున బరిలో నిలపనున్నట్లు ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. మంగళవారం దమ్మపేట మండల పరిధిలోని సరోజినీపురం గ్రామంలో తన స్వగృహం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌సిపి పార్టీ, ఎన్‌డిఎ మహాకూటమిలో భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు. జాతీయ అధ్యక్షులు అజిత్ దాదా పవర్ ఆదేశాల మేరకు పట్టున్న 5 జిల్లాల్లో మొత్తం 370 మంది అభ్యర్థులను ఖరారు చేస్తున్నామని వివరిం చారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ద్వారా పార్టీ బలోపేతం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎన్‌సిపి పార్టీ అభ్యర్థులు ప్రజల్లో చాపకిందా నీరులా దూసుకుపోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాచరణ సిద్ధంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం తథ్యం అని అన్నారు. త్వరలోనే శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యుల అభ్యర్థులను ప్రకటించి, ప్రజా క్షేత్రంలో పర్యటనలు చేసేలా వ్యూహం రూపొందిస్తున్నామని వెల్లడించారు.పార్టీ జాతీయ అధ్యక్షులు అజిత్ దాదా పవర్‌ను తెలంగాణకు తీసుకొచ్చి, సిద్ధాంత చర్చలు, భారీ బహిరంగ సభల ద్వారా పార్టీ అజెండాను ప్రజలకు వివరించనున్నామని తెలిపారు. తెలంగాణ లో ఎన్‌సిపి పార్టీ కీలక నిర్ణయాత్మక శక్తిగా మార బోతోందని ఘంటాపథంగా ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తామని ముక్తకంఠంతో విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఘనంగా మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**– కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు..**

**చిగురుమామిడి, సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):**

హుస్నాబాద్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ 60వ జన్మదిన వేడుకలను చిగురు మామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యకర్తలు,నాయకులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లను,పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం శ్రమించిన మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. రెండుసార్లు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా



గెలుపొంది పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం పనిచేశారు అని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్‌ను గెలిపించుకునేఅందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాయకులు పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చెయ్యాలన్న లక్ష్యం తో పనిచేశారని, భవిష్యత్తులో సతీష్ కుమార్ మంత్రి గా హుస్నాబాద్ నియోజకవర్గానికి మరెన్నో సేవలంది ంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ వైస్ఎంపీపీ బేతి రాజిరెడ్డి, మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, నాయకులు సాంబారి కొమురయ్య, మిట్టపల్లి మల్లేశం,పెనుకుల తిరుపతి, కత్తుల రమేష్, బెజ్జంకి రాంబాబు, జక్కుల రవీందర్, పెద్దపల్లి అరుణ్, సన్నీల్ల వెంకటేష్, హనుడ్ల సత్య నారాయణ,పెసరి రాజేశం,ముక్కెర సదానందం,బుర్ర తిరుపతి గౌడ్,పిల్లి వేణు,శ్యామకూర సంపత్ రెడ్డి, కాలువల సంపత్ రెడ్డి, తోడేటి శ్రీనివాస్,బోయిని రమేష్, అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,గీట్ల తిరుపతి రెడ్డి, చింతపుల అంజయ్య, సన్నీల మల్లేష్, పిల్లి రమేష్ ,బోయిని మనోజ్, కూతురు శరబద్దన్ రెడ్డి, గడ్డం సాగర్ రెడ్డి, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని

**– దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు**

**– కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి**

**వెల్దుర్తి మండల ప్రతిని సెప్టెంబర్,30(తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుక్కునూరు గ్రామం లో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామస్తులంతా కలిసి మెలిసి ఉండాలని



సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య రిజర్వేష న్ల ప్రకారం అభ్యర్థుల గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొ న్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు హనుమన్న గారి నరేందర్ రెడ్డి రాష్ట్ర ఫిషర్మాన్ కార్యదర్శి తలారి మల్లేష్ వెల్దుర్తి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, వెంకటరెడ్డి అన్వేష్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జుక్కల్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు సీనియర్ నాయకులు మల్లికార్జున్ అప్ప మృతి

**కామారెడ్డి, సెప్టెంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో దశాబ్దాలుగా అంకితభావంతో సేవలం దించిన సీనియర్ నాయకులు, బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన మల్లికార్జున్ అప్ప ఈరోజు పరమ పదించడం పార్టీకి మాత్రమే కాకుండా ప్రజలకు కూడా పెద్ద తీరని లోటుగా మిగిలింది. పార్టీ పట్ల అంకితభావం, ప్రజల పట్ల నిస్వార్థమైన సేవ, నిజాయితీ, కష్టపడి పనిచేయడం, త్యాగం ఇవన్నీ మల్లికార్జున్ అప్ప గారి వ్యక్తిత్వానికి నిదర్శనం. ఆయన కేవలం ఒక పార్టీ నాయకుడే కాదు, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఒక ప్రజానాయకుడు. ఎన్నో తరాలకు ఆయన స్ఫూర్తిగా, మార్గదర్శిగా నిలిచారు. ఈ సందర్భంగా నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తమ గాఢమైన బాధను వ్యక్తం చేస్తూ అన్నారు. మల్లికార్జున్ అప్ప నా రాజకీయ ప్రయాణంలో మార్గదర్శకులు మాత్రమే కాదు, మా కుటుంబానికి ఆప్త బంధువుల్లాంటి వారు. చిన్నతనం నుంచే ఆయనతో ఉన్న అనుబంధం మా జీవితంలో ప్రత్యేక స్థానం సంపాదించింది. నేను నేడు రాజకీయంగా నిలదొక్కుకోవడానికి కారణం ఆయన ఇచ్చిన స్ఫూర్తి, మార్గనిర్దేశమే. ఆయనతో గడిపిన ప్రతీ క్షణం నాకు చిరస్మరణీయం. ఆయన చూపిన మార్గం, చెప్పిన మాటలు ఎప్పటికీ నా హృదయంలో నిలిచిపోతాయి. పార్టీ కోసం చేసిన ఆయన త్యాగం, ప్రజల కోసం చేసిన సేవ కాంగ్రెస్ చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచిపోతుంది. ఈ రోజు నేను నిజంగా నా గురువును, నా దారిదీపాన్ని, నా కుటుంబ పెద్దను



కోల్పోయినంత బాధలో ఉన్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబం ఈ దుఃఖాన్ని భరించడానికి దేవుడు శక్తినివ్వాలని మనసారా ప్రార్థిస్తున్నాను.

# దసరా పండుగ సందర్భంగా ఆశా వర్కర్లకు, పూజారులకు దుస్తుల పంపిణీ

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక**

దసరా పండుగ సందర్భంగా ఆశా వర్కర్లు, పూజారులకు కొత్త దుస్తులు పంపిణీ చేశారు BRS పార్టీ నాయకులు, MDR ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్. పటాన్ చెరువు డివిజన్ పరిధిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్న ఆశా వర్కర్లకు, అలాగే భక్తుడికి దేవుడికి మధ్య వారధిగా సేవలం దిస్తున్న పూజారులకు ఈ కార్యక్రమంలో దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార లోపం లేకుండా చేయడానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఆశా వర్కర్లు నిరంతరం ప్రజలకు చేర వేస్తున్నారు. పూజారులు తమ జీవితాన్ని దేవుడి సేవలో అంకితం చేస్తున్నారు. ఇలాంటి వారు దసరా పండుగ సందర్భంగా సంతోషంగా ఉండేందుకు కొత్త దుస్తులు అందించడం ఆనందంగా ఉంది అని పేర్కొన్నారు.



# మల్లికార్జున అప్ప పాడే మోసిన ఎంపీ మాజీ ఎంపీ ఎమ్మెల్యే

**కామారెడ్డి ,సెప్టెంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో దశాబ్దాలుగా అంకితభావంతో సేవలం దించిన సీనియర్ నాయకులు, బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన మల్లికార్జున్ అప్పా శేట్కార్ పరమపదించడం పార్టీకి, ప్రజలకు తీరని లోటు. ఆయన ప్రజాసేవా తపన, పార్టీ పట్ల నిబద్ధత, నిజాయితీ, త్యాగం కాంగ్రెస్ చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచిపోతాయి. ఆయన కేవలం ఒక నాయకుడు కాదు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడు. అంత్యక్రియలలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ స్వయంగా మల్లికార్జున్ అప్పా పాడెను మోసి, చివరి యాత్రలో పాల్గొనడం ఆయన పట్ల ఉన్న గాఢమైన ప్రేమ, గౌరవానికి నిదర్శనం.



ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ మల్లికార్జున్ అప్పా పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి. ఆయన మరణం మా ప్రాంతానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని సంతాపం వ్యక్తం చేశారు. అలాగే మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ భావోద్వేగంతో “ఆయన నా రాజకీయ



జీవితం లో మార్గదర్శకులు మాత్రమే కాకుండా మా కుటుంబానికి ఆప్త బంధువుల్లాంటి వారు. ఆయన చూపిన మార్గం ఎప్పటికీ నాకు ప్రేరణగా నిలుస్తుంది అని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్లికార్జున్ అప్పా కి ఘనమైన నివాళులు అర్పించారు.

# దుర్గామాత మండపం వద్ద మహా యజ్ఞం





**కామారెడ్డి, సెప్టెంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గామాత మండపం ముందు వేద పండితులతో మహా యజ్ఞాన్ని నిర్వహిం చారు. 50 మంది దుర్గ మాత మాల ధారణ భక్తులతో యజ్ఞ కార్యక్రమాన్ని పండితులు విట్టల్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, నారాయణరెడ్డి, జీవన్ రెడ్డి, శివరాత్రి రామచంద్రం, శివరాత్రి లక్ష్మీనారాయణ, శ్రీనాథ్ గౌడ్, మోకాళ్ల హన్మంత్ రెడ్డి, జైపాల్, డాకూరి రవి, కుమ్మరి ప్రవీణ్, మద్దూరి బాపురెడ్డి, నిఖిల్ గౌడ్, శివరాత్రి శేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మను దర్శించుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి





**నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ :30 (తెలంగాణ దిన పత్రిక)**

తునికి గ్రామంలోని నల్ల పోచమ్మ వారి మంగళవారం ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో భాగంగా ఓడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ శ్రీ దుర్గమ్మ పోచమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలనీ,పాడిపంటలతో సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారిని వేడుకున్నా మన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనం గా సన్మానించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సార రామాగౌడ్, నాయకులు కవితా అమర్ సింగ్, ఎల్లమయ్య, గుంజరి ప్రవీణ్ కుమార్, స్వప్న కిషోర్ గౌడ్, కొండల్ రెడ్డి, సాయా గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు...

# పేదల సంజీవని ఆరోగ్య శ్రీ

**–రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జిల్లా టీం లీడర్ యామంకీ అనిల్..**

**చిట్యాల తెలంగాణ పత్రిక:**

నిస్సహాయులు, నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఒక వరం లాటిందని, కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జిల్లా టీం లీడర్



యామంకీ అనిల్ అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డ్యూటీ డాక్టర్ క్రాంతితో కలిసి ఆరోగ్యశ్రీ వార్డును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలు అందించడం కోసం రూ. 5 లక్షలుగా ఉన్న సహాయాన్ని రూ. 10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. దీంతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రభుత్వ ,ప్రైవేటు ఆస్పత్రులలో ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవల కోసం ఆసుపత్రిలో ఆరోగ్య మిత్రను సంప్రదించి రేషన్,ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఆరోగ్య మిత్రలు గుర్రపు రాజమౌళి, స్వప్న,దేవి తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల ఉత్సవం సందర్భంగా మహా అన్నదానం.




ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30:

మండల పరిధిలోని కోదండ రామాలయం, దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు అయిన మంగళవారం అమ్మవారు దుర్గామాత గా దర్శనమిచ్చారు. దుర్గాదేవి అలంకరణతో అమ్మవారిని అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఏన్కూర్ ఎస్సై ఎన్ సంధ్య దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదానం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంత చేశారు.

## కవ్వాల్ లో ఘనంగా దుర్గామాత బోనాలు



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్30(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు గ్రామస్తులు మంగళవారం ఘనంగా బోనాలు సమర్పించారు. మహిళలు మంగళ హారతుల మధ్య బోనాలు నెత్తిన ఎత్తుకొని గ్రామంలో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు పదివేలు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ ఏపూరి రవీందర్ రెడ్డి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబరు 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో గురువారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు, హిందూ ఉత్సవ సమితి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రావణాసురవధ ఉత్సవం, అంగరంగ వైభవంగా, మండల ప్రజలకు నచ్చే విధంగా, రావణాసుర వధ కార్యక్రమాన్ని కనుల పండుగగా చూడాలంటే, అది కచ్చితంగా గూడూరు మండలంలోని తిలకించాలనే విధంగా, ప్రజల మనసులో కోరికను కలిగించే విధంగా ఈ కార్యక్రమాన్ని, ప్రతి సంవత్సరం భారీ ఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి, రోజురోజుకు రెట్టింపు ఉత్సాహంతో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించే క్రమంలో భాగంగా, గూడూరు పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ వైద్యులు, గ్రామ పెద్దలు, శివాలయం చైర్మన్, డాక్టర్ ఏపూరి రవీందర్ రెడ్డి పదివేల రూపాయల విరాళం అందజేశారు. ఈ పదివేల రూపాయల నగదును హిందు ఉత్సవాసమితి అధ్యక్షుడు పింగళి శ్రీనివాస్ తో పాటు కమిటీ సభ్యులకు అందజేశారు.

## సహచర జర్నలిస్ట్ కుటుంబానికి భరోసా




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 30. (తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ జనంసాక్షి విలేకరి శెట్టి పరుశురాం జీవిత సహచారిని శెట్టి మౌనిక (పల్లవి ) గుండె పోటు తో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి టిడబ్ల్యూజేఏ. జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్ సూచనల మేరకు, క్వింటా బియ్యం అందజేశారు. సహచర జర్నలిస్ట్ లకు ఏ ఆపద వచ్చిన టిడబ్ల్యూజేఏ. ఎల్లపుడు ముందు ఉంటదని, జిల్లా గౌరవ అధ్యక్షులు వాసం వెంకటేష్ అన్నారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు తాటి సుదర్శన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ గుగులోత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గట్టి సుధాకర్ లు పాల్గొన్నారు.

# పోతంశెట్టిపల్లి లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

-సద్దుల బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేక పండుగ.

కొల్చారం/తెలంగాణ పత్రిక/

సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా సద్దుల బతుకమ్మను కీర్తిస్తూ పోతంశెట్టిపల్లి అప్పాజీపల్లి వెంకటాపూర0 వివిధ గ్రామాలలో మహిళలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఇంటింటి వద్ద సాంప్రదాయబద్ధంగా సిద్ధం చేసి, మైదానాలు, దేవాలయాల వద్ద సమిష్టిగా ఆరాధించి నిమజ్జనం చేశారు. బతుకమ్మ చుట్టూ వలయం కట్టుకుని మహిళలు సంప్రదాయ గీతాలను ఆలపిస్తూ తాళ్లకు తాళ్లు వేసి నృత్యాలు చేస్తూ పండుగ ఆనందాన్ని రెట్టింపు చేశారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. - సద్దుల బతుకమ్మ ప్రత్యేకత... సద్దుల బతుకమ్మలో అన్నం, ఆకుకూరలు, పప్పులు, కూడిన నైవేద్యం ప్రత్యేకంగా పూలతో సమర్పిస్తారు. ఇది



భక్తిని మాత్రమే కాక, ప్రకృతిని స్మరించుకునే పండుగగా, కుటుంబాల ఒక్కతను ప్రతిబింబించే పండుగగా నిలుస్తుంది. మహిళలు పల్లె వంటకాలతో కూడిన నైవేద్యాన్ని సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. -గ్రామాల్లో పండుగ ఉత్సాహం.. పల్లెలో ప్రతి ఇంటిలో మహిళలు తెల్లవారు జామునే లేచి పూలు ఏరుకుని బతుకమ్మను సిద్ధం చేశారు. గ్రామంలోని చెరువులు గంగమ్మ గుంటలు, దేవాలయాల వద్ద బతుకమ్మలతో కూడిన శోభ అలరించింది. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. -మహిళల అభిప్రాయాలు.. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆత్మ. సద్దుల బతుకమ్మలో అన్నం ఆకుకూరలతో నైవేద్యం సమర్పించడం అంటే ప్రకృతి సంపదకు కృతజ్ఞతలు తెలిపే సంప్రదాయం. ఇది భక్తి, ఆనందం ఐక్యతకు ప్రతీక అని అన్నారు. -సాంప్రదాయం-సంస్కృతి కలయిక.. సద్దుల బతుకమ్మ వేడుకలు పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. పూల రంగులు, పాటల సవ్వడి, నృత్యాల సందడి అమ్మవారి ఆరాధనతో తెలంగాణ సాంస్కృతిక వైభవం ప్రతిఫలించింది. ఈ బతుకమ్మ సంబరాలలో సర్పంచ్ మాజీ నాగరాణి నర్సింలు ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ది రాములు నర్సింలు యాదగిరి శేకులు వెంకట్ దుర్గాప్రసాద్ సత్తి మల్లేష్ నరేష్ ప్రదీప్ అశోక్ రాములు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నియమాలు పాటించాలి

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి , సెప్టెంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సురక్షిత ప్రయాణానికి వాహన దారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. కామారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ భద్రతను మరింత మెరుగుపరచడానికి నిజాంసాగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను సమగ్రంగా పరిశీలించారు. కొత్త బస్టాండ్ నుండి లింగంపేట్, ఎల్లారెడ్డి వైపు వాహన రాకపోకలు సాఫీగా సాగేలా ట్రాఫిక్ సిగ్నల్స్ ను తనిఖీ చేసి, ఇకపై వాహనదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ట్రాఫిక్ ఎస్సై మహేష్ కు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణ మన



అందరి బాధ్యత అని, సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. ప్రతి ప్రయాణంలో ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా సురక్షితం అవుతుందని, రాంగ్ రూట్ లేదా అశ్రద్ధగా డ్రైవ్ చేయడం ప్రమాదాలను పెంచుతుందని తెలిపారు. డ్రంక్ -డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగంతో డ్రైవ్ చేయకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు, ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్-సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం/రాష్ డ్రైవింగ్ %-% లాంటివి చేస్తే వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. కామారెడ్డి పట్టణ పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించి, పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఏఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

# "నిజాంపేట్ పరిధిలో అక్రమ షెడ్ల ను తొలగించండి"









తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెరుగుతున్న అక్రమ షెడ్లు, నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ రమేష్‌కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ, "కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు వెలుస్తుండడం వెనుక టౌన్ ప్లానింగ్ శాఖ నిర్లక్ష్యం వల్ల ఈ సమస్య రోజు రోజుకి పెరుగుతోందన్నారు. ఇకనైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శీలంశెట్టి రమ వీరభద్రం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం నగరంలో నవరాత్రి శోభను మరింత ఆహ్లాదకరంగా మార్చుతూ 51వ డివిజన్ 24 గంటల పంపు నవదుర్గ ఉత్సవ కమిటీ మరియు బుర్హనపురం శ్రీ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఈ రోజు ఘనంగా జరిగింది. భక్తి %-% శ్రద్ధల సమ్మేళనం ప్రతీ ఏటా జరిగే అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం విశేష ప్రాధాన్యం సంతరించుకుంటుంది. అమ్మవారి పాదాల వద్ద భక్తులు సమర్పించే భక్తిశ్రద్ధలలో అన్నదానం మొదటి స్థానంలో నిలుస్తుంది. "అన్నదానం మహాదానం" అనే నానుడికి తగ్గట్టుగా ఈసారి కూడా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించటం విశేషం. ముఖ్య అతిథుల హాజరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమవీరభద్రం , 51వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ గారు హాజరై, అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ -"నవరాత్రి వేళల్లో జరిగే అన్నదానం అత్యంత పుణ్యకార్యం. అమ్మవారి కృపతో భక్తుల ఇళ్ళలో సుఖసంతోషాలు, ఐశ్వర్యాలు నిండిపోవాలని కోరుకుంటున్నాము. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, అనురాగాన్ని పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. భక్తుల అధిక సంఖ్యలో హాజరు



అన్నదానానికి స్థానిక భక్తులు మాత్రమే కాకుండా, సమీప ప్రాంతాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఒకే బాణసంచా కింద అన్నప్రసాదాన్ని రుచి చూడటం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పావనంగా మార్చింది. నిర్వాహకుల కృషి కార్యక్రమం విజయవంతం కావడానికి పరమేష్, తీగల మల్లికార్జున్, మేకల భార్గవ్, రాపర్తి బన్ను,



సంతోష్, రవి తదితరులు విశేషంగా కృషి చేశారు. వీరి సమన్వయంతో అన్నదానం ఎలాంటి అంతరాయం లేకుండా, సజావుగా నిర్వహించబడింది. నవరాత్రుల స్ఫూర్తి దేవి నవరాత్రులు కేవలం పూజలతో మాత్రమే కాకుండా, సమాజంలో సత్సంకల్పాలను, సేవా భావాన్ని పెంచే వేదికగా నిలుస్తాయి. ఈ అన్నదానం ద్వారా మానవతా భావన మరింత బలపడింది. అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ

**-నవీన్ రెడ్డి సిపిఎం మండల కార్యదర్శి**

సెప్టెంబర్ 30 రఘునాథపాలెం (తెలంగాణ) పత్రిక

రఘునాథపాలెం మండల వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని ఆ గ్రామాల శాఖ కార్యదర్శులతో శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రఘునాథపాలెం సిపిఎం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సిపిఎం పార్టీ ద్వారా సమస్యల పరిష్కారం అయినా వాటిని ఆయా గ్రామాలలో ప్రచారం చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో ప్రశ్నించే గొంతుకను గ్రామ ప్రజలు ఇలాంటి ఇబ్బందులు ఉన్న సిపిఎం పార్టీ కార్యకర్తలను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల




నాయకులు, బానోతు నాగేశ్వరరావు, చింతగుర్తి శాఖ కార్యదర్శి, నాగయ్య, జింకల తండా సిపిఎం పార్టీ నాయకులు, షేక్ ఇమామ్, పరికల బోడు తండా సిపిఎం పార్టీ నాయకులు, గుగలోత్ కుమార్, పువ్వాడ ఉదయ్ నగర్, సిపిఎం పార్టీ నాయకులు,



కూచిపూడి నరేష్, తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 50 వేలకు మించి నగదు వెంట తీసుకెళ్లొద్దు

**- ఏడూళ్ళ.బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**

పినపాక, సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక)

ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినందున ప్రజలు 50 వేలకు మించి నగదు తమ వెంట తీసుకువెళ్లకూడదని సీఐ వెంకటేశ్వర రావు అన్నారు. పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక వ్యక్తి రూ.50 వేల నగదు మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందన్నారు.అంతకన్నా ఎక్కువ ఉండి సరైన పత్రాలు లేకపోతే దానిని పోలీసులు సీజ్



చేస్తారన్నారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారన్నారు. అదే ఎక్కువగా ఉంటే ఎన్నికల అధికారులు, ఆదాయ పన్ను, జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారని తెలిపారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు సరైన ఆధారాలు దగ్గర ఉంచుకుని అధికారులకు చూపాలన్నారు తనిఖీల సమయంలో చూపలేకపోయినా తర్వాత ఈ పత్రాలను సమర్పిస్తే జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున నగదు రవాణాపై నిబంధనలు పాటించాలని సూచించారు.

# పలు దుర్గాదేవి మంటపాలను దర్శించుకున్న మారబోయిన రవి యాదవ్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30.

శ్రీ దేవి నవరాత్రుల శుభ సందర్భంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు దుర్గామాత మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్,దుర్గా దేవి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం106 డివిజన్ పాపిరెడ్డి కాలనీ చందానగర్ రైల్వే స్టేషన్ జై దుర్గ భవాని కమిటీ , తార నగర్ సూర్యవంశీ యూత్ అసోసియేషన్ మరియు లింగంపల్లి గ్రామం భగత్ సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన



కార్యక్రమాలలో పాల్గొన్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్



రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ . ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి కరుణాశీస్సులు ఎల్లప్పుడూ కురవాలి. ప్రజలందరూ ఆరోగ్యంతో, ఆనందంతో, సుఖశాంతులతో వర్ధిల్లాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఆయా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో మహాజనసభ

**-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం రోజున చైర్మన్ కొండూరు రవీందర్ రావు అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు కార్యదర్శి సందుపట్ల రాజిరెడ్డి. రైతులకు సంబంధించిన జమ ఖర్చులు చదివి వినిపించారు అనంతరం రవీందర్ రావు మాట్లాడుతూ మా సహకార సంఘం ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలు సకాలంలో సేవలు అందిస్తున్నామని తెలుపుతూ సభ్యుల వాటాధనం సభ్యుల నుండి రావలసిన అప్పులు వడ్డీ బ్యాంకు చెల్లించవలసిన అప్పులు గురించి వివరించారు రైతులు చేసిన పలు




సూచనలను పరిగణలోకి తీసుకుంటూ వాటిని అమలు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు సహకార సంఘంలో కొన్ని ప్రతిపాదించగా వాటిని తీర్మానించి ఆమోదించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండూరు రవీందర్ రావు వైస్ చైర్మన్ రామంజనేయగౌడ్ సెస్




డైరెక్టర్ నారాయణరావు సంఘం డైరెక్టర్ అంజిరెడ్డి. ఆరుట్ల రాజిరెడ్డి, మల్యాల రాజ్ వీర్ కార్యదర్శి రాజిరెడ్డి బ్యాంక్ ప్రతినిధి ముద్దం శ్రీనివాస్ రెడ్డి. కొత్తపెల్లి సింగల్ విండో చైర్మన్ భూపతి సురేందర్. పాలకవర్గ సభ్యులు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో హిందువుల ఐక్యత పంచ పరివర్తన్ కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గోరంటాల గ్రామాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు ప్రధాన వక్తలుగా ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవహ జిల్లెల్ల కరుణాకర్ ఆర్ఎస్ఎస్ ఖండ శారీరిక్ ప్రముఖ్ నేవూరి శివరెడ్డి పాల్గొని హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని పేర్కొన్నారు ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ లింగన్నపేట గోరింటాల శాఖల ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం జరిగింది 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార



సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని తెలిపారు హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో 6 గ్రామాలనుండి 15 మంది గణవేశధారి స్వయంసేవకులు 20 హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



కొడకండ్ల సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక):

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శిబిరం మంగళవారం ముగిసింది. మండలంలోని మొండ్రాయి గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఏడు రోజుల శీతాకాల శిబిరాన్ని ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-పరేటివ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అభిమాన్ ధరావత్ గాంధీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యతోపాటు సమాజసేవ వలన కలిగే సత్ఫలితాలను గురించి తెలియజేశారు. విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలుగుతుందన్నారు . అంతేకాకుండా గతచరిత్రను తెలుసుకోవాలని సూచించారు .విద్యార్థులు సెల్ ఫోన్ లను చూసుకుంటూ సమయాన్ని వృధా చేయడం కన్నా మహాత్మా గాంధీ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్వేపల్లి రాధాకృష్ణ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే లాంటి మహనీయుల జీవిత చరిత్రలను చదవాలి.కష్టంగా కాకుండా ఇష్టపడి చదువుకుని ఉన్నత విద్యావేత్తలు కావాలని సమాజానికి ఉపయోగపడాలని చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని సమాజంలో విద్యార్థులకు గుర్తింపు ఉంటుందన్నారు . ప్రతిరోజు కొత్తదనాన్ని కనుక్కోవాలని, కొత్త విషయాల గురించి తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. శ్రమదానం చేయడం వలన శారీరక వ్యాయమం అవుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మొండ్రాయి గ్రామంలో చాలా చక్కగా శ్రమదానం చేశారని విద్యార్థులకు తెలియజేశారు.ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి జాంబ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన, షేక్ షబ్బీర్ ఇటీవల అనారోగ్యంతో, అకారణంగా మృతి చెందారు. వారికుటుంబ దీనస్థితిని చూసిన, కోనాపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, ఇరవై ఒక్క వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, వారి మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానంలో కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ 16వ వార్డు ప్రధాన రహదారిలో ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన గుంతలు ఏర్పడడంతో అక్కడి ప్రాంతవాసులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని మంగళవారం రోజున శ్రమదానంగా మట్టి పోసి గుంతలను పూడ్చి వేసి తాత్కాలిక పరిష్కార మార్గం ఏర్పాటు చేశారు రాబోయే రోజుల్లో శాశ్వత మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ సహకారంతో పూర్తి రోడ్డు పని చేయగలమని కాలనీవాసులకు హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరపు శంకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు లక్కం నాంపల్లి యువ నాయకులు టేకుమల్ల. ప్రవీణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత మండలం గా పినపాక ఉండాలి సీఐ వెంకటేశ్వరరావు



పినపాక, సెప్టెంబర్ 30(తెలంగాణ పత్రిక)

మండలాన్ని గంజాయి రహిత మండలం గా మార్చాలని ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు గ్రామ యువతకు సూచించారు. మంగళవారం బయ్యారం పోలీస్,ఏడూళ్ల బయ్యారం సీఐ ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలో గంజాయి సేవించడం వలన కలిగే నష్టాలను వివరించారు . గంజాయి సేవించిన అమ్మిన ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం ఉన్న శిక్షల గురించి వివరించారు, ఇటీవల నమోదు అయిన గంజాయి కేసు లో వ్యాపారం చేసే ముద్దాయిల కి సంబంధించి 23 లక్షల విలువ గల వాహనాల మీద ఈ చట్టం ప్రకారం ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గంజాయి రహిత గ్రామం గా ఉండాలని సీతంపేట గ్రామ ప్రజలకు తెలిపారు.ఎవరైనా గంజాయి ఉపయోగించితే పోలీస్ కీ సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ సురేష్, ఏ ఎస్ ఐ మల్సూర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవు

-వెల్దుర్తి ఎస్సై రాజు




వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,30(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిపి పంతులుపల్లి గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు తో పాటు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. పౌరుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కులం పేరుతో ఎవరిని దూషించవద్దని, రెండు గ్లాసుల విధానాన్ని గ్రామాల్లో రూపుమాపాలని సూచించారు. కులం పేరుతో దూషించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల బీఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి గా కొమ్మనబోయిన వేణు యాదవ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన, కొమ్మనబోయిన వేణు యాదవ్, కొత్తగూడ మండలం లో వర్తమాన రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ.. ప్రజల జీవితాలతో వెలుగులు నింపాలనే తన తపనను గుర్తించి, బిఆర్ఎస్ పార్టీ కొమ్మన బోయిన వేణు యాదవ్ ను, జడ్పిటిసి అభ్యర్థి గా బరిలో, దింపాలనే ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న యాదవులు, యాదవ బిడ్డను జడ్పిటిసిగా గెలిపించుకుందామని, కొత్తగూడ యాదవ సంఘం యాదవులు అందరూ, ఒకే తాటిపైకి వచ్చి బలపరుస్తూ మద్దతు ఇస్తున్నట్లు యాదవ సంఘం సభ్యులు తెలిపారు.

## మహా అన్నదాన కార్యక్రమం



పాలకీడు తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

పాలకీడు మండలం గుండెబోయిన గూడెం గ్రామంలోని దుర్గామాత ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గుండెబోయిన గూడెం గ్రామ ప్రజలపై దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో గుండెబోయిన గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాతం శ్రీను. ముండ్ల నాగేష్. మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది.

## జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు పాటుపడదాం

-సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ మండల నాయకులు పందూరి వీరబాబు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(సెప్టెంబర్ 30):

మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలనకు పాటుపడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పందూరి వీరబాబు పిలుపునిచ్చారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 152 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో దమ్మపేట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీసులో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య వక్తగా పందూరి వీరబాబు ప్రసంగించారు. జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. బ్రాహ్మణాధిపత్య సమాజంలో దళితులను వెనకబడిన వర్గాలను



తీవ్రంగా అణచి వేస్తున్న సమయంలో ఆ అణచివేతలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే పోరాడని తెలిపారు. సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పి బాలికల కోసం భారతదేశంలో మొట్టమొదట పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకు ఉందన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని సావిత్రిబాయి పూలే బాలికలకు విద్యను అందించారన్నారు. భారతదేశంలో 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కూడా కుల నిర్మూలన కోసం పాటుపడకుండా వారి అవసరాల కోసం కుల మతాలను ఉపయోగించుకున్నారని ఆయన తెలిపారు. భారత దేశంలో కుల వ్యవస్థ సామాజిక ప్రజాస్వామ్యానికి ప్రత్యక్షంగా, వ్యతిరేకంగా, ఆటంకంగా ఉన్నదని రాజకీయ ప్రజాస్వామ్యానికి కూడా పరోక్షంగా వ్యతిరేకంగా, ఆటంకంగా ఉన్నదని, కుల వ్యవస్థ భారత దేశానికి ప్రత్యేకమైనదని. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇలాంటి వ్యవస్థలు లేవని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, దాని నిర్మూలన లక్ష్యంగా 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సంస్థను ఏర్పరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర నాగమణి, బొగ్గం సంధ్య, పాలగంటి సత్యవతి, పరస శేషమ్మ, గంగాధర రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశాలు

నిర్మల్ జిల్లా:- ప్రతినిధిసెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక

మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల





వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనిఖీ చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, విఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామానంద చటర్జీ 82, వ వర్ధంతి

-రామానంద చటర్జీ వర్ధంది సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జర్నలిస్టులు,అధికారులు, ప్రజా ప్రతినిధులు

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ :30 (తెలంగాణ దిన పత్రిక)

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో భారతదేశ మొట్టమొదటి పాత్రికేయ పితామహుని వర్ధంతి వేడుక సందర్భంగా గత రెండు సంవత్సరాల క్రితం ఆయన పేరుతో ఏర్పాటు చేసిన రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యకుడు నాగరాజు చారీ,తో పాటు జర్నలిస్ట్ లు చటర్జీ 82,వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీవో పుణ్యదాస్, ప్రజా ప్రతినిధులు రాజీవ్ రెడ్డి, పోల నవీన్, హాజరయ్యారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి




ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి మహానుబావున్ని మనము చూడని ఆచారణలో ఎందరో స్వాతంత్ర సమరయోధుల మధ్య తొలి పాత్రికేయునిగా సేవలందించిన గొప్ప వ్యక్తి రామానంద చటర్జీ, కావడం గొప్ప విషయమని వారు కొనియాడారు. చటర్జీ జ్ఞాపకాలను మన ముందుకు తెచ్చి ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను జరుపుకోవడం చాలా మంచి విషయం అని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు చారి,ని తోటి జర్నలిస్టులను అభినదించారు.. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు రవికుమార్ గౌడ్, సత్యనారాయణ, మధు, శ్రీశైలం, కృష్ణ, జామిరోద్దీన్, రమేష్, ప్రవీణ, శ్రీ శైలం, ఆకుల యాదగిరి, ప్రజా ప్రతినిధులు సందీప్ కుమార్, పురుషోత్తం, తో పాటు తదితరులు పాల్గొన్నారు..

## రైతుల సంక్షేమానికి రైతు సేవ సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తాయి





-టీజీ క్యాబ్ వైస్ చైర్మన్,డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ( తెలంగాణ పత్రిక):-

రైతుల సంక్షేమానికి రైతు సేవ సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తాయని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అన్నారు.సోమవారం తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ 53వ సర్వసభ సమావేశం కొత్త కురుమ సత్తయ్య అధ్యక్షతన మన్నెగూడ జేఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమానికి రైతు సేవ సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తాయని అన్నారు.తుర్కయయంజాల్ రైతు సేవ సహకార సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని 51 సంవత్సరంలోకి అడుగు పెట్టింది అన్నారు.సంఘంలోని తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించి సంగం అభివృద్ధికి తోడ్పాటు అందించాలి అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త రామిరెడ్డి,పాలకవర్గం సభ్యులు మాజీ చైర్మన్లు సమ్ రెడ్డి బాల్రెడ్డి,కొంతమల్లారెడ్డి,ఒంగేటి లక్ష్మారెడ్డి,చెక్క లక్ష్మమ్మ,సామ సంజీవరెడ్డి,కుతాడి నర్సింగరావు,కొంద్రు స్వప్న,శ్రీనివాస్,చాపల యాదగిరి,శీలం లక్ష్మమ్మ,జక్క కృష్ణారెడ్డి,సత్యనారాయణరెడ్డి,జక్కరామిరెడ్డి,భార్గవి,సంఘం సెక్రెటరీ వై రాందాస్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్ సోషల్ వర్క్ విద్యార్థి గ్రూప్ -2లో ఎంపిక

కామారెడ్డి, సెప్టెంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బేసిక్ వద్దగల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సంబంధించిన సోషల్ వర్క్ విభాగానికి చెందిన విద్యార్థి గంగాధర్ గ్రూప్ 2 ఉద్యోగానికి ఎంపికయ్యారు. తెలంగాణ యూనివర్సిటీలో 2017 19 బ్యాచ్ కు చెందిన గంగాధర్ యూనివర్సిటీ అధ్యాపకుల సలహాలతో చదివి గ్రూప్-2లో జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ గ్రేడ్ 2 గా ఎంపికయ్యారు. ఆర్మూర్ మండలం అందాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ భూమన్న,బీడీ కార్మికురాలు గోదావరి ల కుమారుడు గంగాధర్. పేద



కుటుంబంలో జన్మించి పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగం సాధించిన గంగాధర్ ను యూనివర్సిటీ అధ్యాపకులు తోటి విద్యార్థులు అభినందించారు. ప్రస్తుతం గంగాధర్ కామారెడ్డి రైల్వే డిపార్ట్మెంట్ లో గ్రూప్ డి ఉద్యోగం చేస్తున్నారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే మళ్లీ ఉన్నత ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యారు ఆయన కృషి ఫలితంగా గ్రూప్-2 ఆఫీసర్ గా ఎంపికయ్యారు. ఈ ఉద్యోగం తనలో మరింత బాధ్యతను పెంచిందని గంగాధర్ అన్నారు. విద్యార్థులు గంగాధర్ను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ముందుకెళ్లా లని కష్టం అనుకోకుండా ఓపికతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ సోషల్ వర్క్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ అంజయ్య అన్నారు.

# కుల రహిత సమాజంపై పోరాడుదాం న్యూడెమోక్రసి

-మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఆదర్శం

-వర్గ రహిత సమాజం కోసం పోరాడుదాం న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ స్థాపించి153 సంవత్సరాలైన సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బచ్చోడు గ్రామంలో కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లిన్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను153 అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పూలే పోరాడాడు అని



రాజేంద్రప్రసాద్ అన్నారు. వారు మాట్లాడుతూ మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు సావిత్రిబాయి పూలే, సమాజంలో మొదటి పంతులమ్మగా అక్షరాలు తీర్చిదిద్ది బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడం కోసం చాలా కృషి చేశారని అన్నారు లిన్యూడెమోక్రసి మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ. మన భారత దేశంలో వర్ణవ్యవస్థలో కానీ, దాని వారసురాలుగా ఉన్న కుల వ్యవస్థలో కానీ, పాత వర్గ దోపిడి వ్యవస్థలు మారి, కొత్త దోపిడీ వ్యవస్థలు ఏర్పడుతున్నప్పటికీ, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిసూద్ర (దళిత) కులాలుగానే చూడబడుతున్నాయని ప్రపంచంలో మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినప్పుడు బానిసలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా స్వాతంత్రులుగా గాని, యజమానులుగా కానీ వీళ్లు లేదని శ్వాసిత నిషేధాలు లేవని. మనదేశంలో బానిస వ్యవస్థకు మారు రూపమే వర్ణవ్యవస్థ అని అన్నారు. కుల రాకాసిని నిర్మూలించగలిగినప్పుడే కుల వ్యవస్థ పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి వీరస్వామి మాజీ లక్ష్మణ్ గ్రామ నాయకులు నందిపాటి రామకృష్ణ ఉప్పయ్య రాకేష్ వెంకన్న వంగూరి రవి నగేష్ తదితరులు పాల్గొన్నారు

# అక్టోబర్ 8న వెంకటాయపాలెంలో జరుగు ఏఐపీకేఎంఎస్ ప్రథమ మహాసభ జయప్రదం చేయండి

## ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ పాలేరు డివిజన్ ప్రథమ మహాసభ అక్టోబర్ 8న ఖమ్మం రూరల్ మండలం వెంకటాయపాలెంలో జరుగుతాయని వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కమిటీ జనరల్ బాడీ దమ్మాయిగూడెం గ్రామంలో అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నాడు జరిగినది ఈ జనరల్ బాడీ సమావేశం కి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కూలీల అందరికీ సంవత్సరానికి 12000 రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇచ్చి




ఆదుకుంటానని 6 గ్యారంటీలలో భాగంగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న ఇప్పటికే అమలుకు నోచుకోవడం లేదని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 వెంటనే ఇవ్వాలి నేటి వరకు ఇవ్వాల్సిన 18 వేల రూపాయలు ప్రతి వ్యవసాయ కూలీ అకౌంట్లో వేయాలి. గ్రామ సభలను ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలను గుర్తించి కూలి చేసే వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులు ఇవ్వాలి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ పథకానికి సంవత్సరానికి 10 లక్షల కోట్లు కేటాయించి రోజు కూలికి 600 రూపాయలు చెల్లించాలి. రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు బీడీ, గీత ,చేనేత ,వృద్ధులకు సంవత్సరానికి 48 వేల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టాన్ని ఏర్పాటు చేయాలి. వీటితోపాటు కూలీలందరి కూడా పెంచాలని ఏఐపీకేఎంఎస్ డిమాండ్ చేస్తుంది. వ్యవసాయ కూలీల అందరికీ స్థలం కేటాయించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను క్రింద ఇండ్లు నిర్మాణం చేపట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శివలింగం, రాష్ట్ర సహాయ కార్యదర్శి బందేల వెంకయ్య, పాలేరు డివిజన్ కార్యదర్శి రెంటల యాదగిరి. వీర్ల వెంకట అప్పారావు. చిర్రా బిక్షం. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు , రాజకీయ పార్టీ ప్రతినిధులు MCC (Model Code of Conduct) కచ్చితంగా పాటించాలి- కలెక్టర్



సంగారెడ్డి సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

రెండవ స్థానిక సంస్థల ఎన్నికల 2025, MPTC, ZPTC, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానిక ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు , అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో నిన్నటి నుండి M C C (Model Code of Conduct) కోడ్ కచ్చితంగా అమలులో ఉంటుందని అన్నారు . ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు M C C నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు . రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఏవైనా సందేహాలు ఉంటే అధికారులతో



సమగ్రంగా నివృత్తి చేసుకోలావని తెలిపారు . ఎన్నికల కోడ్ నిబంధనలు , లా - ఆర్డర్ నిబంధనలు 100% పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టంగా పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , అన్నారు. జిల్లా లో మొత్తం 613 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు , 2872 వార్డులు , రెండవ విడతలో 279 జీ.పీలు ,2498 వార్డులో ఎన్నికలు



నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా, జిల్లా వెనుకబడినతరగతులసంక్షేమశాఖ అది అధికారి జగదీష్ , కాంగ్రెస్ పార్టీ. పాషా. బి ఆర్ ఎస్. తారా సింగ్ . బిజెపి. తులసి రెడ్డి . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. డేవిడ్ ,సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమంలో పోట్రు ప్రవీణ్

-నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ని సన్మానించిన చెన్నూరు గ్రామస్తులు..

కల్లూరు సెప్టెంబర్ 30( తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని చెన్నూరు గ్రామ పంచాయతీ నందు బీసీ కాలనీ లో దేవినవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజ, అన్నదానం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పోట్రు ప్రవీణ్ ని చెన్నూరు గ్రామస్తులు శాలువతో సన్మానించి ఘనంగా సత్కరించారు. సుమారు రెండు వేల మందికి అన్నదానం ఏర్పాటు చేయడమే కాకుండా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొని



కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు అన్నదానం చేసిన ప్రవీణ్ కి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు,మహిళలు బ్యాండ్ మేళాలతో పూలతో బారీ ర్యాలీగా ఘన స్వాగతం పలికారు.కమిటీ సభ్యులు అడిగిన వెంటనే అన్నదానానికి సహకరించిన ప్రవీణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోట్రు ప్రవీణ్ అభిమానులు,చెన్నూరు గ్రామ ప్రజలు,కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ హాజరై



ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వయంగా భక్తులకు అన్నం వడ్డిస్తూ, దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. గ్రామం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ప్రజలందరిపై కురవాలని కోరుతూ సమాజంలోని ఐక్యత, సేవాభావం మరింతగా పెరగాలని సూచించారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిలుముల కిరణ్ రెడ్డి చిలుముల నర్సిరెడ్డి కర్నే రమేష్ కొండపల్లి సూర్య కుమార్ కొండపల్లి నవీన్ కుమార్ కర్నే రవి కర్నే రాజేష్ తోట వెంకట్ కర్ని రమేష్, తోట వెంకట్, కర్ని రవి, కొండపల్లి కుమార్, నవీన్ పి, అశోక్ వార, నాగరాజు కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులందరూ ఉత్సాహంగా పాల్గొని దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం దుర్గాదేవిని వేడుకొన్నారు.౨

# ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల జడ్పీటిసిగా యువజన కాంగ్రెస్ వారికి కేటాయించాలి



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేసి తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా తనకు అవకాశం ఇవ్వాలని అప్పటి సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క కి మరియు అప్పటి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి మండల కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు తిరుమలయపాలెం మండలంలో గతంలో ప్రతి గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలను చేశాడు అలాగే ప్రతి గ్రామం కాంగ్రెస్ నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన తనవంతుగా వారికి అండగా నిలబడ్డారు అలాంటి నిస్వార్థ నాయకుడు ఎన్ ఎస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రస్తుత పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న గుగులోత్ మోహన్ అమ్మ అయిన గుగులోత్ సుగుణ కి లేదా యువజన కాంగ్రెస్ వారికి లేదా మొదటినుండి కాంగ్రెస్ పార్టీ ఉన్నవారికి తిరుమలయాపాలెం మండలం జడ్పీటిసి అభ్యర్థిగా ప్రకటించాలని కోరుకుంటున్నాను.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## రాజ్యాంగం ప్రకారం ఎస్టీలుగా గుర్తించిన వారికే, ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలి

-ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, భారత రాజ్యాంగం ప్రకారం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టి లు అయిన ఆదివాసులకు మాత్రమే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ లకు అటువంటి రిజర్వేషన్లు కల్పించాల్సింది పోయి, రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని, ఏజెన్సీ చట్టాలని ఉల్లంఘిస్తూ.. 5వ షెడ్యూల్ ప్రాంతంలో నివసించడానికి వచ్చిన వలస వాదులు, గిరిజనేతరులకు నాన్ ట్రైబ్స్, బీసీల కు, ఎంపీటీసీ, జెడ్పిటిసి రిజర్వేషన్ 5వ షెడ్యూల్ ప్రాంతంలో, రాష్ట్ర ప్రభుత్వం ఎలా కల్పిస్తుంది. ఇలా ఏజెన్సీ ఏరియాలో బీసీ రిజర్వేషన్ ఇవ్వడం భారత రాజ్యాంగానికి విరుద్ధం. ప్రభుత్వాలే గిరిజనేతరులను ఏజెన్సీ ఏరియాలో వలసలు పెంచి, బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ.. మా ఆదివాసీలకు రిజర్వేషన్ దక్కకుండా చేస్తూ.. మా ఆదివాసి హక్కులను కాలరాస్తున్నా ప్రభుత్వాలు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో బీసీలకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్ ఇవ్వడం వలన, స్థానిక ఆదివాసీలకు రిజర్వేషన్ కోల్పోయి, తీరని నష్టం జరుగుతుంది. అలాగే 5వ షెడ్యూల్ ఏరియాలో ఉన్న గిరిజ నేతరుల ఓటు హక్కును రేషన్ కార్డు, ఆధార్ కార్డులు, బిసి రిజర్వేషన్లను రద్దు చెయ్యాలని, రాష్ట్ర ప్రభుత్వానికి రిమాండ్ చేస్తున్నామని, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి హెచ్చరించారు.

## ఎస్బిఐ ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం.



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:

మండలంలోని నూనెగూడెం గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎస్బిఐ మేనేజర్ స్వానీత ఆదేశాల మేరకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందిస్తున్నామని అందులో భాగంగానే భారతీయ స్టేట్ బ్యాంక్ ఆదేశాల మేరకు మండలంలోని కొన్ని గ్రామాలలో ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక,బ్యాంక్ సిబ్బంది నవీన్, గంగాధర్,రాజమల్లు,గిరిబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న

-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



కొడిమ్యాల సెప్టెంబర్ 30 తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం సమీపంలో గల మన హనుమాన్ దేవాలయంలో నెలకొల్పిన శ్రీ దుర్గా దేవి అమ్మవారిని చొప్పదండి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని చల్లని చూపు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం కొడిమ్యాల మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ మంత్రి డా.లక్ష్మారెడ్డి

ఊరుకొండ సెప్టెంబర్ 30 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో మంగళవారం రోజు సాయంత్రం ఊరుకొండపేట, జకినాలపల్లి, బొమ్మరాజు పల్లి గ్రామాలలో దుర్గామాత పూజలలో మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. గ్రామ ఆడపడుచులు బతుకమ్మలతో లక్ష్మారెడ్డిని స్వాగతం పలికారు. దేవీ నవరాత్రి దుర్గామాత పూజలో మాజీ మంత్రి పాల్గొని దుర్గామాత ఆశీస్సులతో మండల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు. గ్రామ ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు, భక్తులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్ లో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- అందరిని ఆకట్టుకున్న మహిళల ఆటపాటలు.
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30.







నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని లింగంపల్లి విలేజ్, రాజీవ్ గృహకల్ప, ఆరంభ టౌన్షిప్ పలు కాలనీల్లో ఆయా ఉత్సవ కమిటీ వారు ప్రతిష్టించిన శ్రీదుర్గా మాత అమ్మవారిని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం లింగంపల్లిలో చండీ హెూమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినఅన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనటు వంటి సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాటలు పాడుతూ.. సాంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన బతుకమ్మ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ. తెలంగాణ ఆడబిడ్డలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ వి టి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్, మాజీ ప్రెసిడెంట్ రవీంద్ర రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్, ట్రెజరర్ సుధా, ఆర్గనైసింగ్ సెక్రటరీ విజయలక్ష్మి, కుటుంబ రావు, విక్రమ్, సురేష్ రాథోడ్, ఎల్లేష్, హరి, భగత్ సింగ్ యూత్ ప్రణయ్, గౌతమ్, వినయ్, రాకేష్, నవీన్, విక్రమ్ యాదవ్, రాజేష్, హేమంత్, మహిళలు భాగ్యలక్ష్మి, చంద్రకళ, కళ్యాణి, లక్ష్మి, కుమారి, జయ, జయమ్మ, సుధారాణి, పుష్ప, గౌసియా, కమళ, రోజా ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు M.A.రహీమాన్, ACP, వైరా పి.సత్యనారాయణ, SI (IT కోర్ టీమ్) వెంకటేశ్వర్లు, SI (VR) MD. సలీమ్, RSI, CAR, జె.వెంకటేశ్వర్లు, ASI ఏన్కూరు P.S Sk. సయాద్ హుస్సేన్, HC CSB, శ్రీమతి జి. కాంతి, Sr.Asst. CPO, ఖమ్మం ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, RI కామరాజు పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్



-ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన బతుకమ్మ పండుగ వేడుకలు.





తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 30

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్)/టి సి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు స్థానిక సంబవాంగ్ పార్క్ లో అత్యంత కోలాహలంగా కన్నుల పండుగగా జరిగాయి.ప్రత్యేక బతుకమ్మ సాంప్రదాయ పాటలతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఆటపాటలతో ఎంతో హుషారుగా ఈ వేడుకలు అంబరాన్నంటాయి. భారతదేశం నుండి వచ్చిన స్థానికుల తల్లిదండ్రులు మరియు బంధువులు కూడా ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ సంబరాల్లో సింగపూర్ స్థానికులతో పాటు ఎంతో మంది అతిథులు మరియు ఎన్నారైలు సుమారు 2500 నుండి 3000 వరకు పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ వేడుకలలో పాల్గొన్న అంతర్జాతీయ శ్రీ కృష్ణ మందిరం (ఐ ఎస్ కె ఎం), సింగపూర్ వారికి మరియు వై.ఎస్.వి.ఎస్.ఆర్.కృష్ణ (పాస్పోర్ట్ అటాచ్, ఇండియన్ హై కమిషన్, సింగపూర్) గార్లకు టి సి ఎస్ ఎస్ సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము, ఉపాధ్యక్షులు జూలూరి సంతోష్ కుమార్ మరియు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. సింగపూర్ లో నివసిస్తున్న తెలుగు వారందరికీ మరియు స్థానికులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తు దశాబ్దానికి పైగా సింగపూర్ లో బతుకమ్మ పండుగకు విశేష ఆదరణ కలుగజేయడం ద్వార బతుకమ్మ వైభవాన్ని చాటిచెప్పుతూ టి సి ఎస్ ఎస్ చరిత్రలో నిలిచిపోవడం జరిగిందని సొసైటీ సభ్యులు అన్నారు. టి సి ఎస్ ఎస్ తో ప్రేరణ పొంది ఇతర సంస్థలు కూడా బతుకమ్మ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సంబరాలు విజయవంతంగా జరుగుటకు సహాయ సహకారాలు అందించిన దాతలకు పేరు పేరున ప్రతి ఒక్కరికి టీసీఎస్ఎస్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ కేటగిరీ కార్పొరేట్ మరియు వ్యక్తిగత దాతలను శాలువాలతో సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల మరియు కోశాధికారి నంగునూరి వెంకట రమణ , సొసైటీ ఉపాధ్యక్షులు బసిక ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, జూలూరి సంతోష్ కుమార్ ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్, శశిధర్ రెడ్డి, రవి కృష్ణ విజాపూర్,సంతోష్ వర్మ మాదారపు మరియు కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు పులిగిళ్ల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి మరియు చల్ల కృష్ణ మొదలగు వారు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు సొసైటీ మహిళా విభాగ సభ్యులు గడప స్వాతి, బొందుగుల ఉమా రాణి ,నంగునూరు సౌజన్య, బసిక అనిత రెడ్డి, హేమ లత, దీప నల్ల, జూలూరు పద్మజ,కాసర్ల వందన, నడికట్ల కళ్యాణి, ఎర్రమ రెడ్డి దీప్తి, హరిత విజాపూర్, సౌజన్య మాదారపు, ఆవుల సుష్మ, పులిగిల్ల హరిత, సృజన వెంగళ, హర్షిణి మామిడాల, సుధా రాణి పెసరు, రావుల మేఘన, చల్ల లత మొదలగు వారు ఈ బతుకమ్మ పండుగ విజయవంతం కావడం లో కీలక పాత్ర పోషించడం జరిగింది. ఈ వేడుకలకు సహకారం అందించిన కార్పొరేట్ స్పాన్సర్స్ - మై హెూమ్ గ్రూప్ కంస్ట్రక్షన్స్, మురాసు మాస్టర్ ఫైనాన్సియల్ కన్సల్టెంట్, సంపంగి రియాలిటి అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, జి.ఆర్.టి జ్యువెల్లర్స్, ఏ టి ఎస్, ఏ.ఎస్.బి.ఎల్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్, ప్రద్ ఈవెంట్ మేనేజ్ మెంట్, అభిరామి జ్యువెల్లర్స్, గారెంటో అకాడమీ, వజ్ర బిల్డింగ్ వాల్యూస్, బులియన్ కింగ్,బంజారా ఫైన్ డైనింగ్ రెస్టారెంట్,వైజ్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబస్ డెవలపర్స్ ,జోయాలుక్కాస్ జ్యువెల్లర్స్, ఎవోల్వ్, టాటా విన్స్, కుమార్ ప్రాప్ నెక్స్ ,డెసిమల్, ఫీస్టా సింగపూర్ ట్రావెల్స్, సూపర్ డీలక్స్, తందూర్ లాంజ్ అతేంటిక్ ఇండియన్ రెస్టారెంట్, సరిగమ గ్రాండ్ రెస్టారెంట్ - బిస్త్రో, వీర ఫ్లేవర్స్ ఇండియన్ రెస్టారెంట్ మరియు వ్యక్తిగత దాత లు ప్లాటినం కేటగిరీ : కామారెడ్డి మిత్రులు, సింగపూర్ గోల్డ్ కేటగిరీ : కీఎంశేఎం శ్రీ సత్యనారాయణ శివనాథుని (సతీష్) గారి మిత్రులు, విక్రం, అశోక్ ముద్దం - గాలి వెంకటరమణ - ఫ్రెండ్స్బీ సిల్వర్ కేటగిరీ:అలెక్స్ - నవీన్ , కరుణాకర్ రెడ్డి సురం, అనిల్ కుమార్ దూడం,నీలం రాకేష్ - మిత్రులు, కవిత ఆనంద్, వేణుగోపాల్ లాలంగర్, ఓలం వెంకటరమణ, మల్లేష్ బరపతి, సాయి కృష్ణ కొమాకుల, నాగానంద్ రాపోలు, సుజయ్ కుమార్ తోట, రాజ్ కుమార్ గొడిశాల, విజయ రామా రావు పోలినేని మరియు చింతకింది రమేష్ గార్లకు సొసైటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పండుగ వేడుకలో భోజనం వడ్డించడానికి సహకారం అందజేసిన కల్వ లక్ష్మణ్ రాజు, మనోజ్ కుమార్ ఏదుళ్ల, లక్ష్మారెడ్డి గార్లపాటి, వెంకట్ ఓలం, సమ్మయ్య మొలుగూరి, చేతన్ తమ్ముల, కిరణ్ రాచకొండ, జీవన్ రెడ్డి పొద్దుటూరి, వేణుగోపాల్ లాలంగర్, మార్తాండ్, సందీప్ రెడ్డి వల్లెపు, అనిల్ కుమార్ సాదు, నాగ శివకుమార్ సిరిపురపు, సురేష్ (ఫీస్టా సింగపూర్ ట్రావెల్స్), ప్రదీప్ కుమార్ చారి, హరి విక్కీ, సిన్న బొద్దుల , మహేష్ చెట్టిపల్లి, వినయ్, గడ్డం సాగర్ ,నీలం సుఖేందర్ , నరేష్ కుమార్ నొల్ల, మహేష్ చెలెవేరి మరియు శ్రీకాంత్ పుల్లూరి లకు, వాలంటీర్స్ ఆర్ధం సందీప్ కుమార్ , గిరి ప్రసాద్ అభిమల్ల, మల్లవేణి సంతోష్ కుమార్ లకు, బస్సులు సమన్వయ పరచడంలో సహకరించిన మనోజ్ కుమార్ ఏదుళ్ల, సాయి కృష్ణ కొమాకుల, అనిల్ కుమార్ దూడం,? కిరణ్ కైలాసపు, కల్వ లక్ష్మణ్ రాజు, నీలం రాకేష్, నిఖిలేష్ నార్ల గార్లకు, పార్క్ యాజమాన్యానికి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బతుకమ్మలను మరియు సంప్రదాయ ఉత్తమ వస్త్రధారణలో ముస్తాబైన ఆడపడుచుల ఎంపికలో సహకరించిన మాధవి లాలంగర్, స్వప్న ముద్దం, సృజన బైస మరియు స్వప్నకైలాసపు గార్లకు, బతుకమ్మ ఆటకు కొరియోగ్రఫీగా సహకరించిన దీప రెడ్డి గార్లకు, వీడియో మరియు ఫోటోగ్రఫీ కి సహకరించిన సింగపూర్ తెలుగు టీవీ యాజమాన్యం రాధా కృష్ణ మరియు కృష్ణ నెల్లుట్ల గార్లకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాసర్ల శ్రీనివాస్, రవికృష్ణ విజాపూర్, ప్రవీణ్ కుమార్ సి హెచ్ మరియు సాత్విక నడికట్ల - సంజన బొందుగుల (జూనియర్ కమిటీ మెంబెర్స్) లు పండుగ వేడుకల వ్యాఖ్యాతలుగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.